ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :294 18 శుక్రవారం సెప్టెంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా
- సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

...మిగతా 2 లో...

# వైభవంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం...



- పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి
- అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి
- సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం
- రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు

తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## 2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు.. కేసీఆర్ భూములపై పొంగులేటి సంచలన ప్రశ్నలు

- 2004 అఫిడవిట్‌లో కేసీఆర్‌కు భూమి లేదన్న పొంగులేటి
- ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారన్న బీఆర్ఎస్ వాదనపై కౌంటర్
- ఎన్నికల అఫిడవిట్లలో ఆస్తుల పెరుగుదల కనిపిస్తోందన్న మంత్రి
- బీఆర్ఎస్ పాలనలో ఆస్తులు ఎలా పెరిగాయని నిలదీత

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భూముల వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని కేసీఆర్ పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు.

...మిగతా 2 లో...

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల
- మహబూబ్‌నగర్, వరంగల్ నియోజకవర్గాలకు ఎన్నికల ప్రక్రియ
- సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- పాత ఓటర్లు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని స్పష్టం
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన

...మిగతా 2 లో...




కేసీఆర్, కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..

## తీవ్రంగా స్పందించిన కేటీఆర్

- కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందనడంపై కేటీఆర్ ఆగ్రహం
- మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలేనని స్పష్టం
- పుట్టుక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధమని ప్రకటన
- మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్‌కు సవాల్
- సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.



## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు.. పర్యావరణహిత వేడుకలపై ప్రశంసలు

- బడా గణేశ్ ను దర్శించుకున్న హరీశ్, తలసాని, కాలేరు వెంకటేశ్
- ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలన్న హరీశ్ రావు
- నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలని సూచన

భాగ్యనగరం నడిబొడ్డున కొలువైన ప్రపంచ ప్రసిద్ధ ఖైరతాబాద్ పంచ ముఖ సంకట మహాగణపతిని బీజేపీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు దర్శించుకున్నారు.

...మిగతా 2 లో...



## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు: రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

- తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి
- రజాకార్ల ఘోరాలను గత పాలకులు తొక్కిపెట్టారని మండిపాటు
- ఎంఐఎంకు అనుకూలంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శ

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

...మిగతా 2 లో...

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది: కవిత

- సెప్టెంబర్ 17 సందర్భంగా జెండా ఆవిష్కరించిన కవిత
- తెలంగాణ పోరాట స్ఫూర్తిని గుర్తుచేసిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి
- కాంగ్రెస్, బీజేపీలపై కవిత విమర్శలు
- విలీన చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆరోపణ
- మతాలకు అతీతంగా ప్రజలు పోరాడారని వెల్లడి



తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరా చక శక్తులను గద్దె దించుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమన్నారు. అయితే ఈ చారిత్రక రోజును కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ విలీనానికి స్టేట్ కాంగ్రెస్ పోరాటమే కారణమని సీఎం చెబుతున్నారని, అది వాస్తవం కాదని కవిత అన్నారు. సంస్థానాల్లో పోరాటం చేయడం తమ విధానం కాదని అప్పట్లో మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిజాం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 10 లక్షల ఎకరాల భూమిని భారత యూనియన్‌లో విలీనం తర్వాత కాంగ్రెస్ తిరిగి జమీందార్లకు అప్పగించిందని ఆరోపించారు

...మిగతా 2 లో...

# 'మీ మనస్తత్వం మార్చుకోండి...

జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. "తమిళనాడు గడ్డపై హిందీ బోధించబోమని చెప్పడం కుదరదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో నవోదయ పాఠశాలల స్థాపనకు అవసరమైన స్థలాలను గుర్తించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలని సూచించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేస్తూ, "మీరు మీ మనస్తత్వాన్ని మార్చుకోవాలి. నవోదయ విద్యాలయాలు కేంద్రం ఇస్తోంది.. వీటి వల్ల తమిళనాడు ప్రమాణాలేమీ తగ్గిపోవు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మెలగాలి. ఢిల్లీ ప్రజలు చెన్నై వారిని, అలాగే చెన్నై ప్రజలు ఢిల్లీ వారిని దూరం చేసుకోకూడదు" అని హితవు పలికింది. నవోదయ పాఠశాలల ఏర్పాటు ద్వారా తమిళనాడులో విద్యావకాశాలు మరింత మెరుగుపడతాయని కోర్టు అభిప్రాయపడింది. వివాదం నేపథ్యం ఇదే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే నవోదయ విద్యాలయాలు త్రిభాషా సూత్రాన్ని (హిందీతో సహా) అనుసరిస్తాయి. అయితే, తమిళనాడులో ద్విభాషా విధానం అమలవుతుండటంతో, హిందీని తప్పనిసరి చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది తమ విద్యా విధానానికి విరుద్ధమని వాదిస్తోంది. అంతేకాకుండా, ఇది ఒక ఐచ్ఛిక పథకమని, దీనిని కచ్చితంగా అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశించలేదని పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో, ప్రతి జిల్లాలో ఆరు వారాల్లోగా స్థలాలను గుర్తించాలని 2025 డిసెంబర్ 15న సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని తమిళనాడు ప్రభుత్వం కోరగా, ధర్మాసనం అందుకు నిరాకరించింది. స్థలాల గుర్తింపు కోసం మరో మూడు నెలల గడువు ఇస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 14కి వాయిదా వేసింది. అయితే, తక్షణమే భూసేకరణ చేయాలని తాము చెప్పడం లేదని, కేవలం అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని మాత్రమే ఆదేశిస్తున్నామని కోర్టు స్పష్టం చేసింది. భాషా విధానంపై నెలకొన్న సమస్యలను కేంద్రంతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించింది.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడగింపు

-మంథని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కార్నాటి కృష్ణ

మంథని ప్రతినిధి, ప్రజావీక్షణం, సెప్టెంబర్ 17:



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడగించినట్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కార్నాటి కృష్ణ లు తెలియజేశారు. ఇంటర్మీడియెట్, ఓపెన్ ఇంటర్, రెండేళ్ల ఐటీఐ, పాలిటెక్నిక్ లేదా 10o2 అర్హత ఉండి రెగ్యులర్ గా డిగ్రీ చేయలేని యువతి, యువకులందరూ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ www.online.braou.ac.in లేదా www.braouonline.in ద్వారా పదో తరగతి, ఇంటర్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజులను సెప్టెంబర్ 30 లోగా చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ ను లేదా మొబైల్ నంబర్ 73829 29649, 9948488737 లో సంప్రదించాలని కోరారు.

## మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

మంథని ప్రతినిధి, ప్రజావీక్షణం, సెప్టెంబర్ 17:




మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిషయ్య మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్రం రాలేదని, తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలనలో అరాచకత్వాలకు గురైందని, కేంద్ర ప్రభుత్వం అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా చివరి నిజాం ను తొలగించి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసిందని ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నిజాం నుండి తెలంగాణ ప్రాంతం స్వాతంత్రం పొందిందని తెలియజేశారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలోని దుర్మార్గాలను, తెలంగాణ సాయుధ పోరాట ముఖ్య ఘట్టాలను, ఆపరేషన్ పోలో గురించి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, రామకృష్ణ, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, సందీప్ బోధనేతర సిబ్బంది దుర్గరాజు, రాజు, సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని పట్టణాభివృద్దే మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయం

-రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రతినిధి, ప్రజావీక్షణం, సెప్టెంబర్ 17:

మంథని పట్టణ అభివృద్దే మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయమని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి లు అన్నారు. గురువారం మంథని పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో నష్టపోతున్న వారిని సంప్రదించి పనులు ముందుకు తీసుకెళ్లాలని తమకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారని వారు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా పక్షపాత వైఖరి అవలంబించవద్దని మంత్రి సూచించినట్లు వారు పేర్కొన్నారు. నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. మూల మలుపుల వద్ద అలాగే నాలుగు రోడ్లు కలిసే ప్రాంతం విస్తారంగా ఉండాలని ప్రణాళికలను రూపొందించినట్లు వారు వివరించారు. గతంలో రోడ్లు చిన్నగా ఉండడంతో రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం మూలంగా అనేక ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ పనుల్లో అవసరం అయిన చోట్ల నూతన స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు తో పాటు గ్రామస్తులు మహావాది విజయ్ కుమార్, రంగి అమర్నాథ్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

-జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ రెడ్డి

మంథని ప్రతినిధి, ప్రజావీక్షణం, సెప్టెంబర్ 17:

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ నిజాం సంస్థానం పరిధిలో తెలంగాణ ప్రాంతం కొనసాగిందని, అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం,విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశాన్ని మరింత సుభిక్షంగా పరిపాలించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, కో-కన్వీనర్ నాంపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కరెంగుల రాజశేఖర్, మాజీ పట్టణ అధ్యక్షుడు బుడిద తిరుపతి తదితర సీనియర్ నాయకులు, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, బోయిని నారాయణ, చిలివేరు సతీష్, నరమల్ల కృష్ణ, మణుగు కొమురయ్య, దొడ్డిపట్ల శంకర్, పార్వతి విష్ణు, అయింటి మల్లేశ్, కొరవేన సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని ప్రతినిధి, ప్రజావీక్షణం,సెప్టెంబర్ 17:

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని సింగిల్ విండో కార్యాలయంలో సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రజాకార్ల అరాచకాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువ లేనివని అన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా పాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, దాసరి లక్ష్మీ మొండయ్య, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, బెజ్జెంకి సదానంద్, నారమల్ల విద్యాసాగర్, కొత్త స్వప్న, పైడాకుల రాకేష్, గూడెల్లి మధు మోహన్, మోతుకూరి సాగర్, నారమల్ల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు



## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు: రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు.ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

## 2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు.. కేసీఆర్ భూములపై పొంగులేటి సంచలన ప్రశ్నలు

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ స్వయంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లను గతంలో ఎక్స్‌లో పంచుకున్న పొంగులేటి.. తెలంగాణ ఉద్యమ కాలంలో, ఆ తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆయన ఆస్తులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్లే స్పష్టం చేస్తున్నాయని అన్నారు.బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే.. కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని పొంగులేటి ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు, పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లే ఈ ఆస్తులు వచ్చాయా అని నిలదీశారు. అయితే ఇవన్నీ ఆరోపణలేనని, వాటిపై సంబంధిత ఆధారాలు లేదా అధికారిక నిర్ధారణను పొంగులేటి తన పోస్టులో వెల్లడించలేదు. ఉద్యమకారుల త్యాగాల పునాదులపై కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకుందని పొంగులేటి ఆరోపించారు. కేసీఆర్‌కు పుట్టుకతోనే వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ చెబుతున్నారని, మరి 2004 ఎన్నికల అఫిడవిట్‌లో ఆ వివరాలు ఎందుకు లేవని ప్రశ్నించారు.ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు రాశారా? లేక ప్రజలకు తప్పుడు సమాచారం చెబుతున్నారా? అని కేటీఆర్‌ను పొంగులేటి నిలదీశారు.

## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు.. పర్యావరణహిత వేడుకలపై ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... చార్మినార్, గోల్కొండ కోటల మాదిరిగానే హైదరాబాద్ అంతర్జాతీయ బ్రాండ్ ఇమేజ్‌ను నలుదిశలా సగర్వంగా చాటడంలో ఖైరతాబాద్ వినాయకుడి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేవలం పరిమాణంలోనే కాక, భక్తుల నమ్మకంలోనూ ఇది 'బడియా గణేశ్'గా నిలిచిందని అభివర్ణించారు. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తులో పూర్తిగా మట్టితో రూపుదిద్దుకున్న పంచముఖ సంకట మహాగణపతిని ప్రతిష్ఠించి ఉత్సవ కమిటీ పర్యావరణ పరిరక్షణకు గొప్ప సందేశమిచ్చిందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి ముప్పు లేని మట్టి వినాయకులనే పూజించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.మరోవైపు ఉత్సవాలను ఎంత వైభవంగా నిర్వహిస్తున్నామో, నిమజ్జన ఘట్టంలోనూ అంతే అప్రమత్తత అవసరమని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పటాన్‌చెరు పరిధిలో నిమజ్జనం సమయంలో చోటుచేసుకున్న విషాదకర సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ముందస్తుగా ప్రభుత్వ యంత్రాంగం, ఉత్సవ సమితులు సమన్వయంతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది: కవిత

మొదటిపేజీ తరువాయి

బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు. ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా ఆనాటి చరిత్రకు మతం రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆ పోరాటం జరిగిన సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని అన్నారు.జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా మతాలకు అతీతంగా ప్రజలే స్వచ్ఛందంగా పోరాటం చేశారని కవిత తెలిపారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి వారు సైకిళ్లపై తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు.కాళోజీ, దాశరథి, షోయాబుల్లాఖాన్, మగ్దూం మొయినుద్దీన్ వంటి కవులు, రచయితలు తమ రచనలతో ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని చెప్పారు. వారి స్ఫూర్తితో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వారు పోరాటంలో ముందుకు వచ్చారని పేర్కొన్నారు.అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన కూడా కులమతాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని కవిత అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పేదల ఇళ్లను కూల్చే ప్రయత్నాలను నిలిపివేయాలి.





**సిపిఎం బాపట్ల జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఎన్.బాబురావు,బాపట్ల పట్టణ నాయకులు కె.శరత్.**

బాపట్ల : సెప్టెంబర్ 17 ( ప్రజా వీక్షణం )

బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు శారదాపురి కాలనీలో ముస్లిం సోదరుల స్మశాన వాటిక ప్రహరీ గోడ పక్కన పోరంబోకు స్థలంలో గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న సుమారు 20 నిరుపేద కుటుంబాలను ఉన్నపలంగా ఖాళీ చేయించాలని కొందరు ప్రైవేటు వ్యక్తులు మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గమని సీపీఎం బాపట్ల నాయకులు కే. శరత్,సీపీఎం పార్టీ బాపట్ల జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఎన్. బాబురావు అన్నారు.గురువారం వారు మాట్లాడుతూ.....వృద్ధులు, వితంతువులు,నిరుపేద కుటుంబాలు ఎవరికి ఇబ్బంది కలిగించకుండా అక్కడ నివాసం ఉంటున్నారని తెలిపారు.ఉన్నపలంగా ఇళ్లను ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడంతో ఆ కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తాము కష్టపడి రూపాయికి రూపాయి కూడా గట్టి నిర్మించుకున్న ఇళ్లను తొలగించే విధంగా అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కొన్ని ఇళ్లను తొలగించే ప్రయత్నాలు కూడా జరిగాయని అన్నారు.కరెంటు కట్ చేస్తామని,బుల్డోజర్ తెచ్చి రాత్రివేళ ఇళ్లు పడగొడతామని బెదిరిస్తూ పేద కుటుంబాలపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. ఈ విషయంపై అధికారులను సంప్రదించినా అర్థంలేని సమాధానాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు పేదలను భయపెట్టే విధంగా వ్యవహరించడం తగదన్నారు.బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేని అనేక కట్టడాలు ఉన్నప్పటికీ వాటి జోలికి అధికారులు వెళ్లడం లేదని,ప్రభుత్వ స్థలాలను బడాబాబులు ఆక్రమించుకున్నా నోటీసులు ఇచ్చే ధైర్యం చేయడం లేదని శరత్, బాబురావు ఆరోపించారు. అయితే నిరుపేదలు నివాసం ఉండేందుకు చిన్న గూడు నిర్మించుకుంటే మాత్రం అధికారాన్ని ఉపయోగించి వారిపై జులుం చేయడం అన్యాయమన్నారు.శారదాపురి కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా ఇళ్లను తొలగించే చర్యలు చేపట్టరాదని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే నోటీసులు,తొలగింపు చర్యలను నిలిపివేసి, సంబంధిత కుటుంబాలతో చర్చించి సమస్యకు మానవతా దృక్పథంతో పరిష్కారం చూపాలని కోరారు.పేదల ఇళ్లను కూల్చే ప్రయత్నాలు కొనసాగితే సీపీఎం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ప్రజా ఉద్యమం చేపడతామని ఎన్ బాబురావు కె.శరత్ హెచ్చరించారు. పేదల జోలికి వస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

# సర్వర్ పనిచేయక కెనరా బ్యాంకు ఖాతాదారుల అవస్థలు

బాపట్ల : సెప్టెంబర్ 17 ( ప్రజా వీక్షణం )

బాపట్ల రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంకులో సర్వర్ మొరాయించడంతో బ్యాంకు సేవలకు అంతరాయం ఏర్పడింది.సర్వర్ పనిచేయకపోవడంతో నగదు ఉపసంహరణ, డిపాజిట్లు, ఇతర బ్యాంకింగ్ లావాదేవీల కోసం వచ్చిన ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బ్యాంకు వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఖాతాదారులు వాపోతున్నారు.అత్యవసర పనుల కోసం బ్యాంకుకు వచ్చినప్పటికీ సర్వర్ సమస్య కారణంగా లావాదేవీలు జరగకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు.సర్వర్ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి బ్యాంకింగ్ సేవలను సాధారణ స్థితికి తీసుకురావాలని ఖాతాదారులు కోరుతున్నారు.



# భక్తితో గణపతికి పూజలు..

దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజావీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక అనుష హైస్కూల్ పాఠశాలలో నాలుగో రోజు అయిన వినాయక చవితి సందర్భంగా గురువారం భక్తి శ్రద్ధతో గణపతికి పూజ చేశారు. అర్చకులు ప్రాణేష్ చారి, ఆధ్వర్యంలోపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మణెమ్మ తిప్పారెడ్డి, ఉపాధ్యాయులు విశ్వప్రభ, కల్పన, బిందు,ఇందు, మంజుల, మహేశ్వరి, శశికళ, మమత, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారం డివిజన్‌లోని బాలాజీనగర్‌లో వినాయక మండపం వద్ద భారీ అన్నదానంలి





**మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడువేల మందికి అన్న ప్రసాదం**

పటాన్ చేరు : సెప్టెంబర్17 (ప్రజావీక్షణం)

బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం డివిజన్ పరిధికి చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు వినాయకుడి పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. మండపాన్ని సందర్శించిన వారందరినీ గుండ్ల మహేందర్ రెడ్డి కండువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సుమారు మూడువేల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు .వినాయక చవితి సందర్భంగా బాలాజీనగర్‌లో ఏర్పాటైన మండపం వద్ద జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ సుజాత మహేందర్ రెడ్డి నేతృత్వంలో మండపం నిర్వాహకులు, స్వయంసేవకులు సమర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వి. చంద్రారెడ్డి, కొలన్ బాల్ రెడ్డి,కొలన్ రవీందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఆనంద్ కృష్ణ రెడ్డి,వేణు పాల్ రెడ్డి, బాలసుబ్రమణ్య రెడ్డి పి. లక్ష్మా రెడ్డి, బి. జైపాల్ రెడ్డి, రత్నం, పుండరికం, శ్రీకాంత్ యాదవ్, మన్నే సతీష్, ప్రభు,కృష్ణం రాజు, నరసింహా రాజు,శ్రీనివాస్ రావు, బి.శ్రీశైలం,వడ్డే చిన్న,స్థానిక ప్రజలు, భక్తులు,జిఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..

దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజావీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గురువారము బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పాత బస్టాండ్ వద్ద బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, జాతీయ జెండాను ఎగరవేశారు. తదుపరి ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా కేకుకట్ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యజ్ఞ భూపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, కౌన్సిలర్ ఉమారాజు, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణంరాజు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# హమారా ప్రసాద్ శవయాత్ర ఘనంగా నిర్వహించిన మాలమహానాడు...

**మద్దతు తెలిపిన ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ సంఘాలు మరియు రాజకీయ పార్టీలు**

నరసరావుపేట : సెప్టెంబర్ 17 ( ప్రజా వీక్షణం )

గురువారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ న్యాయవాది ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ అనే వాడు అంబేద్కర్ గారి పై కల్పిత నాయకుడు అంటూ అంబేద్కర్ వాదుల్ని కోట్లాది భారతీయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడి శుక్రవారం అనగా 18.9.2026 హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు పుస్తకాన్ని ఆవిష్కరిస్తానని పలుకుతున్న ప్రగల్భాలను వ్యతిరేకిస్తూ ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేట మాల మహానాడు కార్యాలయం నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వరకు హమారా ప్రసాద్ గాడి దిష్టిబొమ్మను పాడే మీద పెట్టి శవయాత్రను నిర్వహించడం జరిగింది పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ని తక్కువ చేసి మాట్లాడుతూ అనవసరంగా అంబేద్కర్ని ఎక్కువ చేసి చూపిస్తున్నారంటూ రాజ్యాంగం అంబేద్కర్ రాయలేదంటూ అంబేద్కర్ పదోతరగతి తప్పాడని వాగిన ఆవారా అలియాస్ హమారా ప్రసాద్ గాడి పై దేశద్రోహం కేసు పెట్టాలని కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తున్నాడని ఆర్టికల్ 51 ఉల్లంఘిస్తున్నాడని అంబేద్కర్ అంటే ఒక భారతదేశం మాత్రమే కాదు ప్రపంచ దేశాలలో ప్రధానంగా అమెరికా లండన్ జపాన్ హంగేరీ కెనడా సౌత్ ఆఫ్రికా లాంటి దేశాలలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసి ఆయన పుట్టినరోజు ఏప్రిల్ 14 ని ఘనంగా ప్రపంచ దేశాలు నిర్వహిస్తూ ఉంటే కేవలం ఎవడో తెలియని హమారా ప్రసాద్ అనే వాడు ఈ విధంగా అంబేద్కర్ పై కల్పిత నాయకుడు అని పుస్తకం రాస్తూ ఉంటే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రాలో అన్ని రాజకీయ పార్టీలు మౌనాన్ని చూస్తే వీరంతా ఆర్ఎస్ఎస్ బిజెపి కనుసనల్లో వారి పార్టీలు ప్రభుత్వాలు నడుస్తున్నాయని తేటతెల్ల మవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాల చొరవతో హమారా ప్రసాద్ అనే వాడిని తక్షణమే అరెస్ట్ చేసి అంబేద్కర్ మరియు ప్రజాస్వామ్యవాదుల మనోభావాలను కాపాడాలని లేనిపక్షంలో మెజారిటీ ప్రజలు గలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీల ఆగ్రహానికి మీ పార్టీలు మీ ప్రభుత్వాలు బలి అవ్వక తప్పదని హెచ్చరించారు .హమారా ప్రసాద్ శవయాత్ర అనంతరం అంబేద్కర్ పాదాల వద్ద వాడి దిష్టిబొమ్మను పెట్టి దగ్ధం చేశారు.ఈ కార్యక్రమం మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షులు వుస్తేల జయరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పల్నాడు జిల్లా నుండి అన్ని మండల నియోజకవర్గ మాల మహానాడు కమిటీ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోదా జాన్ పాల్ న్యాయవాది మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు ,దారా అభినయ దర్శన్ భరోసా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోటా సుబ్బు మాదిగ ,బాదుగున్నల శీను బీసీ సంక్షేమ సంఘం ,బుదాల బాబురావు బిఎస్పి ,వంజా జాన్ ముత్తయ్య సీనియర్ దళిత నాయకులు ,విడతల రమాదేవి జన జాగృతి మహిళా మండలి ,చితిరాల మీరయ్య ఎమ్మార్పీఎస్ ఎస్ షేక్ మౌలాలి ఎంఐఎం ,జూలూరి రమేష్ జై భీమ్ సంక్షేమ సంఘం ,నల్లపాటి రామారావు పిడియం , కోటా నాయక్ ఏపీ గిరిజన సంఘం ,వై వెంకటేశ్వరరావు పిడియం ,వెంకటస్వామి అమరావతి రజక ఐక్యవేదిక ,షేక్ మస్తాన్ వలీ ఎంఐఎం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు..

దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని గురువారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంవద్ద, ఎంపీడీవో కార్యాలయం వద్ద, ఎమ్మార్వో కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఉప తహసిల్దార్ దీపిక, జాతీయ జెండాలను ఎగరవేశారు. వివిధ ప్రభుత్వ కార్యాల వద్ద పాఠశాలల వద్ద జాతీయ జెండాలను అధికారులు ఉపాధ్యాయులు ఎగరవేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# భారతీయులందరికి స్ఫూర్తిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోడీ

## ప్రభుత్వ హోమియో వైద్యులు దాసరి చంద్రశేఖర్

**పర్చూరు : సెప్టెంబర్ 17 ( ప్రజా వీక్షణం )**

ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఆదేశాల మేరకు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకల సందర్భంగా బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ గురువారం ఉదయం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అడపాల కృష్ణ ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయం వద్ద నరేంద్ర మోడీ పుట్టిన రోజు కేక్ కటింగ్ చేయించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ మన దేశ ప్రధాన మంత్రి శ్రీయుత నరేంద్ర మోడీ నేడు 76వ సంవత్సరంలోకి అడుగుపెట్టారని, ఆయన ఒక సామాన్యునిగా జన్మించి ఒక అసమాన్యునిగా ఎదిగి భారతీయులందరికీ స్ఫూర్తిగా నిలిచారని, ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నుంచ దేశవ్యాప్తంగా ఆయుష్ వైద్యానికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ సంవత్సరం మన ఆంధ్ర రాష్ట్రానికి ఆయుష్ వైద్య అభివృద్ధి కోసం 185.75 కోట్ల నేషనల్ ఆయుష్ మిషన్ నిధులు కేటాయించారని,ఇది వారికి దుష్ఫలితాలు లేని మన భారతీయ సాంప్రదాయ వైద్య విధానాలపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, కావున ప్రజలందరూ కూడా ప్రభుత్వం వారు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది,ఎమ్మెల్యే హెచ్ పి శృతి,బిజెపి నాయకులు కాంచనపల్లి శ్రీనివాసరావు,మర్రిపూడి నటరాజ్,బొగది నాగేశ్వరరావు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటెలిజెన్సీ తిరుపతయ్యను సన్మానం చేసినకొండ ప్రశాంత్ రెడ్డి..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా వీక్షణం**

మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం ఇంటలిజెన్స్ ఏ ఎస్ఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన తిరుపతయ్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి ఆయనకు దేవరకద్ర నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, శాలువాతో ఘనంగా చేశారు. నూతన బాధ్యతలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, వీధి నిర్వహణలో అంకిత భావంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం లో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ యజ్ఞ బుపాల్ రెడ్డి,4 వార్డు కౌన్సిలర్ ఉమ రాజు, దేవన్న సాగర్, నాగిరెడ్డి, అశోక్,అనీల్, ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .



# కార్యకర్త ను పరామర్శించిన కొండ ప్రశాంత్ రెడ్డి..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా వీక్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని అడవి అజిలాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కార్తీక్ గౌడ్ అనారోగ్య కారణాలవల్ల శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గురువారం దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, పరామర్శించారు. కార్తీక్ గౌడ్ ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలనిఆయన వైద్యులను కోరారు. వారి తల్లితండ్రులకు చిన్నయ్య గౌడ్, సరోజనమ్మ కు మనోధైర్యాన్ని చెప్పారు.



# శివలింగానికి సూర్యకిరణాలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజావీక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఈశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శివాలయం వద్ద గురువారం ఉదయము శివలింగానికి సూర్యకిరణాలు తాకాయి. శివలింగానికి సూర్యకిరణాలు తాకడం ఎంతో అదృష్టం అని అర్చకులు అన్నారు. శివలింగానికి అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. భక్తులు కూడా శివలింగానికి ప్రత్యేకంగా పూజలు చేశారు.



# తలసేమియా నివారణకు శాశ్వత పరిష్కారం

**(హెచ్. ప్రతాప్)**

తలసేమియా ఒక వ్యాధి మాత్రమే కాదు.. జీవితాంతం కొనసాగాల్సిన వైద్య సంరక్షణకు దారితీసే వంశపారంపర్య సమస్య. శరీరంలో తగినంత హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాకపోవడం వల్ల రక్తహీనత ఏర్పడుతుంది. తీవ్రమైన తలసేమియా మేజర్ ఉన్న పిల్లలకు క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం. అందువల్ల తలసేమియా నియంత్రణను కేవలం రోగులకు చికిత్స అందించే అంశంగా కాకుండా నివారణ, ముందస్తు గుర్తింపు, సురక్షిత రక్తం, దీర్ఘకాలిక సంరక్షణతో కూడిన సమగ్ర ప్రజారోగ్య కార్యక్రమంగా చూడాలి. భారత్‌ను ప్రపంచంలో తలసేమియా అధిక భారాన్ని మోస్తున్న దేశాల్లో ఒకటిగా పరిగణిస్తున్నారు. అందుబాటులో ఉన్న అంచనాల ప్రకారం దేశంలో సుమారు 1.5 లక్షల మంది తలసేమియా రోగులు ఉండగా, ప్రతి సంవత్సరం దాదాపు 12 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయి. బీటా తలసేమియా వాహకుల శాతం సుమారు 3--4 శాతంగా ఉంది. అంటే దాదాపు 3.5--4.5 కోట్ల మంది ఈ జన్యు లక్షణాన్ని మోస్తున్నారని అంచనా. కొన్ని గిరిజన, ప్రాంతీయ సమూహాల్లో ఈ ప్రాబల్యం మరింత ఎక్కువగా ఉండటం సమస్యను మరింత సంక్లిష్టం చేస్తోంది. ఇక్కడ మొదటి ప్రాధాన్యం వాహకుల గుర్తింపుకే ఇవ్వాలి. వాహకుడు అనారోగ్యంతో ఉన్న వ్యక్తి కాదు. అయితే భార్యాభర్తలిద్దరూ వాహకులైతే వారి సంతానంలో తీవ్రమైన తలసేమియా వచ్చే ప్రమాదం ఉంటుంది. అందువల్ల పాఠశాల, కళాశాల స్థాయిలో స్వచ్ఛంద స్క్రీనింగ్, వివాహానికి ముందు లేదా సంతాన ప్రణాళికకు ముందు పరీక్షలు, గర్భధారణ ప్రారంభ దశలో దంపతులిద్దరికీ పరీక్షలు, అవసరమైనప్పుడు జన్యు సలహా అందించే వ్యవస్థను విస్తరించాలి. ఇది భయపెట్టే విధానం కాకుండా సమాచారంతో నిర్ణయం తీసుకునే అవకాశాన్ని కల్పించే విధానం కావాలి. ఇప్పటికే తలసేమియాతో జీవిస్తున్న పిల్లల విషయంలో మరో కీలక అంశం సురక్షితమైన రక్త సరఫరా. ఇటీవల ఝార్ఖండ్‌లో తలసేమియా బాధితులైన ఐదుగురు పిల్లలకు హెచ్ఐవీ కలుషిత రక్త మార్పిడి ద్వారా వైరస్ సోకిన ఘటన రక్త భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. తలసేమియా రోగులు జీవితంలో అనేకసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి రావచ్చు. అందువల్ల ఒక్కసారి జరిగిన నిర్లక్ష్యం కూడా వారి జీవితంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ప్రతి రక్త యూనిట్‌కు కఠినమైన పరీక్షలు, నాణ్యత నియంత్రణ, నిల్వ విధానాలు, రక్తకేంద్రాల నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి. భారతదేశంలో ఇప్పటికే 2016లో హీమోగ్లోబినోపతీల నివారణ, నియంత్రణకు సమగ్ర మార్గదర్శకాలు, జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రక్తకేంద్రాలు, డే కేర్ కేంద్రాలు, మందులు, ప్రయోగశాలలు, సిబ్బంది శిక్షణకు మద్దతు వంటి చర్యలు ఉన్నాయి. తలసేమియా బాల సేవా యోజన కింద అర్హులైన రోగులకు ఎముకమజ్జ మార్పిడి కోసం రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే పథకం కూడా ఉంది. రక్త లభ్యత, రక్తకేంద్రాల సమాచారానికి ఈ-రక్తకోశ్ ఉపయోగపడుతోంది .అయితే పథకాలు ఉండటం మాత్రమే సరిపోదు. విధానం నుంచి అమలుకు వెళ్లే దశలోనే అసలు పరీక్ష ఉంటుంది. ప్రతి జిల్లాలో తలసేమియా స్క్రీనింగ్, నిర్ధారణ, జన్యు సలహా, రక్త మార్పిడి, ఐరన్ నియంత్రణ చికిత్సలను అనుసంధానించిన కేంద్రాలు అవసరం. రోగుల కోసం జాతీయ స్థాయి డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు చేసి, చికిత్స, రక్త అవసరాలు, పరీక్షలు, ఫలితాలను గోప్యతతో నమోదు చేయాలి. తలసేమియా మేజర్ ఉన్న పిల్లలకు క్రమం తప్పని రక్త మార్పిడితో పాటు శరీరంలో ఇనుము పేరుకుపోకుండా చికిత్స, గుండె--కాలేయ పర్యవేక్షణ, పోషకాహారం, మానసిక సహాయం అందాలి. అర్హత ఉన్నవారికి ఎముకమజ్జ మార్పిడి వంటి చికిత్సలను మరింత అందుబాటులోకి తీసుకురావాలి. తలసేమియాపై అసలైన విజయం ఆసుపత్రుల్లో ఎక్కువ రోగులను చికిత్స చేయడంలో కాదు.. భవిష్యత్తులో కొత్త కేసుల సంఖ్యను తగ్గించడంలో ఉంది. ముందస్తు స్క్రీనింగ్, జన్యు సలహా, గర్భస్థ శిశు నిర్ధారణ, సురక్షిత రక్తం, నాణ్యమైన దీర్ఘకాలిక చికిత్స---ఈ ఐదు అంశాలను ఒకే సమగ్ర వ్యూహంగా అమలు చేసినప్పుడే తలసేమియా భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు .రక్తం కోసం ప్రతి బిడ్డ జీవితాంతం ఎదురుచూడాల్సిన పరిస్థితిని తగ్గించాలంటే.. నేటి నుంచే నివారణపై పెట్టుబడి పెట్టాలి. తలసేమియా బాధితుడికి సురక్షితమైన రక్తం హక్కు; రాబోయే తరానికి తలసేమియా ముప్పు తగ్గించడం సమాజం యొక్క బాధ్యత.

# ఉచిత వైద్య సేవలకు.. జల గోస!





- ఐదు రోజులుగా నీటి సరఫరా బంద్
- వైద్య సేవలపై ప్రభావం
- రక్త పరీక్షల రిపోర్టులకు ఆలస్యం
- మరుగుదొడ్లకు నీటి వసతి లేక ఇబ్బంది
- తాగేందుకు వాటర్ లేక సతమతం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు నీటి గోస పట్టిపీడిస్తుంది. గత ఐదు రోజులుగా వైద్యశాల వైద్యశాలకు నీటి సరఫరా లేక ఆరోగ్య సేవలపై ప్రభావం చూపడంతో పాటుగా తాగేందుకు నీరు లేక రోగులు సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. రక్త పరీక్షలు సజావుగా జరిగి అందుకు సంబంధించిన రిపోర్టులు సకాలంలో ఇవ్వాలంటే రక్త పరీక్షల ల్యాబ్ కు నీటి వసతి ఎంతో ముఖ్యం. అలాంటిది గత ఐదు రోజుల నుండి ఆ ల్యాబ్ కు నీటి వసతి లేక రక్తపరీక్ష రిపోర్టులు సకాలంలో అందక ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. ఎమర్జెన్సీ బ్లాక్ కు జనరల్ బ్లాకు నీటి సదుపాయం అత్యంత అవసరం. తాగేందుకు నీరు లేక కొంతమంది బయట నుంచి వాటర్ బాటిల్స్ ను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల సందర్శకులపై రోగులపై ఆర్థిక భారం పడుతుంది. ప్రతిరోజు వందల సంఖ్యలో వైద్య సేవల నిమిత్తం ప్రజలు ఈ పెద్ద ఆసుపత్రికి వస్తుంటారు. నిరంతరం నీటి సదుపాయం ఉండాల్సి ఉండగా కొరత ఎందుకు ఏర్పడుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవి...?**

భద్రాద్రి జిల్లా కేంద్ర ప్రధాన ప్రభుత్వాసుపత్రికి నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య గత ఐదు రోజులుగా ఉన్నట్లుగా కొందరు ఆసుపత్రికి వచ్చే సందర్శకులు ఆరోపిస్తున్న పరిస్థితి ఉంది. భోజనం చేయాలన్న దాహం తీర్చుకోవాలన్న నీటి వసతి ఎంతో ప్రాధాన్యం. ఒకరోజు నీటి వసతి ఆగిపోయిన ఎంతో ఇబ్బంది కలుగుతుంది. అలాంటిది ఐదు రోజులు గడుస్తున్నా నీటి సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకు రాకపోవడం విమర్శలకు తావిస్తోంది. కనీసం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అయినా ఆసుపత్రికి నీటి సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉంది. కొందరి నిర్లక్ష్యం వల్లనే నీటి సమస్య ఏర్పడుతుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్యశాఖ అధికారుల స్పందించి తక్షణమే ధర్మాస్పత్రికి నీటి సదుపాయాన్ని కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

**పర్యవేక్షణ లేకనే సమస్యలు..**

భద్రాద్రి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేని కారణంగానే సమస్యలు వస్తున్నాయని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భూక్య రమేష్ ఆరోపించారు. ఐదు రోజులుగా ఆసుపత్రికి నీటి సమస్య ఉన్న తీర్చలేని దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా లో ఏమైనా లోపాలు ఏర్పడితే తక్షణమే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సదుపాయాలు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం కావడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఆసుపత్రికి నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం..







**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజావీక్షణం**

మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామ శివారులో ఉన్న కాకతీయ పాఠశాలలో వినాయక విగ్రహానికి మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. గురువారం సాయంత్రం వినాయక విగ్రహాన్ని వాహనంపై పెట్టుకుని వచ్చి అక్కడి నుంచి ఊరేగింపుగా దేవరకద్ర పెద్ద చెరువు వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ ఉపాధ్యాయులు వినాయక విగ్రహానికి పూజలు చేసి బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ, గణపతి బొప్పా మోరియా అంటూ, చెరువులో నిమజ్జనం చేశారు. అక్కడ మున్సిపల్ సిబ్బంది వారు దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలకు చేశారు.

# జీనుగురాల పాఠశాలలో ఉచితంగా భగవద్గీత పంపిణీ..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా విక్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని జీనుగురాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సిరి ఫౌండేషన్ వారు ఉచితంగా భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలోని విద్యార్థులందరికీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సిరి ఫౌండేషన్ బాధ్యులు బాదం ప్రవీణ్ కుమార్, విజయకుమార్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులందరూ ప్రతిరోజూ ఒక శ్లోకం నేర్చుకోవాలని, భగవద్గీతను మించిన గ్రంథం మరొకటి లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు జి. అశోక్ కుమార్, బాదేపల్లి విజయలక్ష్మి, పూడూరు నాగరాజు, భీంపల్లి శ్రీకాంత్, జి.విద్యాధర్ రెడ్డి, టి.విజయలక్ష్మి, బి.శోభిత తదితరులు పాల్గొన్నారు.




# సింగ పూర్ స్టడీ టూర్ కు దేవరకద్ర యం ఈ ఓ పి బలరాం ఎంపిక..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా వీక్షణం**



అంతర్జాతీయ స్థాయి లో ఉత్తమ బోధన విధానాలను అధ్యయనం చేసేందుకు గాను తెలంగాణ విద్యా శాఖ చేపట్టిన సింగపూర్ స్టడీ టూర్ కు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల విద్యాధికారి ( యం ఈ ఓ )పి. బలరాం ఎంపిక య్యారు. అంతర్జాతీయ అధ్యయన పర్యటనకు రెండవ విడతగా 10 మంది అధికారులను ఎంపిక చేయగా అందు లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి మహబూబ్ నగర్ డి ఈ ఓ విజయ కుమారి,దేవరకద్ర యం ఈ ఓ బలరాం, లు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి 26 తేదీ వరకు సింగపూర్ లో జరిగే స్టడీ టూర్ కు దేవరకద్ర యం ఈ ఓ బలరాశీ శనివారం సింగపూర్ కు బయలు దేరివెళ్ళనున్నారు. ఈ నెల 26 వ తేదీ వరకు యం ఈ ఓ బలరాశీ సింగపూర్ లో పర్యటించి ఉత్తమ బోధన విధానాల పై అధ్యయనం చేయనున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి యం ఈ ఓ బలరాశీ సింగపూర్ పర్యటనకు ఎంపిక కావడం అభినందనీయం. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా 29 మంది ఉపాధ్యాయులు సింగపూర్ టూ ర్ కు ఎంపిక చేయగా అందులో దేవరకద్ర నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. నార్లోని కుంట ప్రాథమిక పాఠశాల కు చెందిన ఎస్ జి టి ఉపాధ్యాయుడు నోమేశ్వర్ రెడ్డి, దేవరకద్ర ఉర్దూ మీడియం పాఠశాలకు చెందిన నఫీస్ ఉన్నీసా బేగం (స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్) సింగపూర్ టూర్ కు ఎంపికయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి డి ఈ ఓ విజయ కుమారి, దేవరకద్ర యం ఈ ఓ పి.బలరాశీ , ఉపాధ్యాయులు నోమేశ్వర్ రెడ్డి , నఫీస్ ఉన్నీసా బేగం లు ఈ నెల 19న సింగ పూర్ స్టడీ టూర్ కు వెళ్లనున్నారు.

# టీ. నరసాపురం మండలంలో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్-2026' కార్యక్రమం ప్రారంభం ..

## ప్రజలకు విస్తృత వైద్య సేవలందించడమే లక్ష్యం!

**టీ. నరసాపురం, సెప్టెంబర్ 17:(ప్రజా వీక్షణం)**

దేశ ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని, ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో టీ. నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం "సేవా సంకల్ప అభియాన్ 2026" కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. నేటి నుంచి సరిగ్గా ఒక నెల రోజుల పాటు, అనగా అక్టోబర్ 17వ తేదీ వరకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పి.ఎస్.ఎస్. ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వర్షాకాలంలో ప్రబలే వెక్టర్ బోర్న్ (దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి) వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన ముందుజాగ్రత్తలపై ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.అనంతరం వైద్యాధికారి జె. కల్పనరాణి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉన్న వివిధ వైద్య సేవలు, జాతీయ రక్షణ మరియు నియంత్రణ కార్యక్రమాలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక వైద్య సౌకర్యాలు మరియు పోషకాహార వివరాలను ప్రజలకు పూసగుచ్చినట్లు వివరించారు. సబ్ యూనిట్ మలేరియా అధికారి ఎన్.ఏ. ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సువర్ణ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 17 వరకు అందుబాటులో ఉండే ఈ ప్రత్యేక వైద్య సదుపాయాలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ప్రారంభ కార్యక్రమం అనంతరం జిల్లా మలేరియా అధికారి నేరుగా పీహెచ్‌సీ ల్యాబ్‌ను సందర్శించి తనిఖీ చేశారు. ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షలు, అందుబాటులో ఉన్న పరికరాలు మరియు వైద్య సేవల తీరుపై ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి పి. శ్రీనివాసరావు,కోవడమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గ, మలేరియా హెల్త్ అసిస్టెంట్లు కే. శ్రీనివాసరావు, ఎన్. తాతారావు, ఇతర వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రాహుల్గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం





**ముత్తంగి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నీలం**

**కన్యాకుమారినుంచి కాశ్మీరవరకు పాదయాత్ర చేస్తున్న కాటూరి వెంకటేశ్వర్లు**

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధుముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముత్తంగి రింగ్ రోడ్ వద్ద ఘనస్వాగతం పలికారు.**

**పటాన్ చేరు : సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

కన్యాకుమారినుంచి కాశ్మీరవరకు కొనసాగుతున్న జాతీయ పాదయాత్ర బుధ వారం పటాన??చరు నియోజకవర్గానికి చేరుకుంది. ప్రకాశంజిల్లాకు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసా గుతున్న ఈ పాదయాత్రకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధుముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముత్తంగి రింగ్ రోడ్ వద్ద ఘనస్వాగతం పలికారు. అక్కడినుంచి ముత్తంగి డివిజన్ పరిధి లోని పిఎస్ఆర్గార్డెన్స్ నిర్వహించిన కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించి అభినందించారు. కాటూరి వెంకటేశ్వర్లు గత జూన్ 19న కన్యాకుమారినుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలమీదుగా ఇప్పటివరకు 1,500 కిలోమీటర్లకు పైగా కాలినడకన ప్రయాణించి తెలంగాణలోని పటాన్చెరు నియోజకవర్గానికి చేరు కున్నారు. దేశంలోని వివిధప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్య లు, అభిప్రాయాలు, ఆకాంక్షలను తెలుసుకుంటూ యాత్రను కొనసాగిస్తు న్నారు. కార్యక్రమంలో ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, సంపత్రెడ్డి, నారాయణ దాసు, మణికంఠ, సందీప్ గౌడ్, మాజీసర్పంచ్లు రాజిరెడ్డి, సుంకరి రవీం దర్, జగన్, సీనియర్ నాయకులు ముత్తంగి అశోక్, మధుపంతులు, గడ్డ యా దయ్యా, షాపురం నరసింహారెడ్డి, రుద్రారం లక్ష్మారెడ్డి, దండోరా నర్సింహ, గోపాలకృష్ణ, లకారం లక్ష ?మరెడ్డి, సంజీవ, సందీపాయాదవ్, మైలారం శ్రీను, పాండు, శంకర్, ప్రకాష్ రాథోడ్, ప్రవీణ్, రంజిత్, రాజ్ గోపాల్, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో భద్రాద్రి అభివృద్ధికి కృషి

- ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- విద్య వైద్యం మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత
- రహదారి రైల్వే విమాన రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం):**

అన్ని రంగాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కృషి చేయడంతో పాటుగా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ విద్య వైద్యం మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దీనికి తోడు రహదారి రైల్వే విమాన రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు తీసుకుంటున్న ట్లుగా రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరిం చుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసీ కార్యాలయ ంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజన్నారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.పేద ప్రజల సంక్షేమం విద్య వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. యువతకు నాణ్యమైన విద్య మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా విద్యా సంస్థలు మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సాగునీరు విద్యుత్ మార్కెటింగ్ రవాణా సౌకర్యాలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విస్తృతమైన సహజ వనరులు అటవీ సంపద గిరిజన సంస్కృతి బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిలో జిల్లా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీతో పాటు ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా వైద్య రంగాల్లో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారి రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పాండురంగాపురం నుంచి మాల్కంగిరి వైపు రైల్వే మార్గం అభివృద్ధి ద్వారా భద్రాచలానికి రైల్వే కనెక్టివిటీ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అమరావతి--జగదల్పూర్ జాతీయ రహదారిని కొత్తగూడెం భద్రాచలం మీదుగా నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కొత్తగూడెం ఇల్లెందు హైదరాబాద్ మార్గాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు జిల్లాలోని ఇతర ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.విమానాశ్రయానికి ప్రయత్నాలు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రహదారి రైల్వే రవాణాతో పాటు గోదావరి నదీ మార్గం ద్వారా రవాణా అవకాశాలను అభివృద్ధి చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పర్యాటకులు సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను విద్య వైద్యం వ్యవసాయం పరిశ్రమలు రవాణా పర్యాటకం మౌలిక వసతులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం.విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో ఘనంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం

-- ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించిన టీడీపీ శ్రేణులు

-- హాజరైన కార్పొరేషన్ డైరెక్టర్లు, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు



**జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం):**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాయంత్రం 6:00 గంటలకు "ఆశీర్వాద దీపం" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు.భారత దేశ ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని కోరుతూ ఈ ఆశీర్వాద దీపం కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక దీపాలను వెలిగించి, వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణుల కేకోల మధ్య కార్యాలయ ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ రెడ్డి కిషోర్ శెట్టి, బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబురీ రామచంద్రరాజు, మరియు బొబ్బర రాజు పాల్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలను, చేపడుతున్న సంక్షేమ పథకాలను కొనియాడారు.ఈ ఆశీర్వాద దీపం కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి, కీలక నాయకులు పరిమి సత్తిపండు, రాజాన పండు, మహంకాళి రాంబాబు, గుమ్మడి ప్రసాద్, చెరుకూరి శ్రీధర్, దాకారపు కృష్ణ, గడిగోయిల రాధాకృష్ణ, కొంచాడ ప్రసాద్, తెరగారపు సాయి, శీలం గోపి, సయ్యద్ అన్వర్, కరణం రాంబాబు, కొత్తూరు బోసు, ముప్పిడి విష్ణు, బుల్లియ, దుద్దే దుర్గారావు, గొల్లపూడి కామరాజు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ సభ్యులు, వీరాభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అందరికీ మిఠాయిలు పంచి ప్రధాని జన్మదిన శుభాకాంక్షలు సంతోషంగా పంచుకున్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..

దేవరకద్ర,సెప్టెంబర్ 17 ప్రజా విక్షణం

మండల కేంద్రమైన చెరువు కట్ట వద్ద ఉన్న దేవాలయం వద్ద ఆలయంలో గురువారం విశ్వకర్మ మండల సంఘం ఆధ్వర్యంలో నాయకులు విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను వేరు చేద్దాం.. పరిశుభ్రతను కాపాడుదాం

### విద్యార్థులకు అవగాహన కల్పించిన స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)





పట్టణ ప్రజానీకం చెత్తను వేరు చేసి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తాడేపల్లిగూడెం స్పెషల్ గ్రేట్ కమిషనర్ ఎం.ఏసుబాబు సూచించారు. స్వచ్ఛత హి సేవ--2026 కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గురువారం నాలుగు డబ్బాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం. ఏసుబాబు మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు చెత్తను వేర్వేరు రకాలుగా విభజించి నిర్దేశించిన డబ్బాల్లోనే వేయాలని సూచించారు. ఆకుపచ్చ డబ్బాలో తడి చెత్తగా కూరగాయల తొక్కలు, మిగిలిన ఆహార పదార్థాలు, నీలం డబ్బాలో పొడి చెత్తగా పేపర్, ప్లాస్టిక్, గాజు సీసాలు వేయాలని సూచించారు. ఎరుపు డబ్బాలో ప్రమాదకర వ్యర్థాలైన బ్యాటరీలు, మందులు, ట్యూబ్‌లైట్లు, నలుపు డబ్బాలో శానిటరీ వ్యర్థాలైన డైపర్లు, న్యాప్‌కిన్లు, మాస్కులు వేయాలని తెలిపారు. పరిశుభ్రత పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు తమ ఇళ్లలోనూ నాలుగు డబ్బాల విధానాన్ని పాటించేలా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వై.వెంకటరమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి.సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి.ప్రసాదరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వి.జగదీశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ హరీష్, శానిటేషన్ సూపర్‌వైజర్ సోమేశ్వరరావు, ఏఎస్‌ఓ రజనీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీలు, పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సమస్యలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వడ్డీ రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఫీడ్ ధరలు పెరగడం వల్ల రైతులపై పడుతున్న ఆర్థిక భారం తదితర అంశాలను చర్చించినట్లు వివరించారు.



## ఆశీస్సుల దీపం వెలిగించిన ఎంపీ డీకే అరుణ..

దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా వీక్షణం



ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని మహబూబ్నగర్ బిజెపిఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని కోరుకుంటూ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఆశీస్సుల దీపం బిజెపి ఎంపీ డీకే అరుణ, వెలిగించారు. గత 25 ఏళ్లుగా నిరంతరాయంగా ప్రజాసేవలో కొనసాగు తున్న ప్రధాని మోదీ కి ఆ భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షిం చారు. ప్రధాన మంత్రి జన్మదినం సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ఘనంగా సేవా కార్యక్రమాలు దివ్యంగుల కు ఉపకరణాల పంపిణీ, రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, ప్రత్యేక పూజలు బీజేపీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు నిర్వహించారు. వివిధ సేవ కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులను,కార్యకర్తలను ఎంపీ డీకే అరుణ అభినందించారు.

# రూపాయి వృథా చేయకుండా ఆదర్శంగా ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు







### నేటి రాజకీయాలకు కొత్త బాటలు వేసిన బీజేపీ నాయకులు పోలవరం ఏ ఎం సీ వైస్ ఛైర్మన్ కొండేపాటి రామకృష్ణ!

కొయ్యలగూడెం, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం ఆంధ్రప్రదేశ్ బ్యూరో ఇంచార్జ్‌లి ఎల్లే రవీంద్ర ):

దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పోలవరం నియోజకవర్గంలో బీజేపీ నాయకులు అత్యంత వినూత్నంగా, సమాజానికి ఆదర్శంగా నిలిచే రీతిలో నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పోలవరం నియోజకవర్గం బీజేపీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా, ప్రశంసనీయంగా మారింది. ఎలాంటి హంగు ఆర్భాటాలకు పోకుండా, కేవలం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

**కేకులు, ఫ్లెక్సీలు, పాలాభిషేకాలకు కొండేపాటి రామకృష్ణ స్వస్తి!**

నేటి రాజకీయాల్లో నాయకుల పుట్టినరోజులంటే కేకులు కట్ చేయడం, భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, కటౌట్లు పెట్టడం, పాలాభిషేకాలు చేయడం సర్వసాధారణం అయిపోయింది. కానీ, ఆ సంప్రదాయానికి స్వయంగా కొండేపాటి రామకృష్ణ పూర్తిగా స్వస్తి పలికారు.

**ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..**

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా మేము ఎలాంటి కేక్‌లు కట్ చేయడం లేదు,ఫ్లెక్సీలు పెట్టడం లేదు, పాలాభిషేకాలు లాంటి వాటికి పూర్తిగా దూరంగా ఉంటున్నాము. రూపాయి కూడా వృథా చేయకుండా, ఆ డబ్బును, సమయాన్ని పూర్తిగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకే కేటాయించాము" అని ఆయన గర్వంగా తెలిపారు. మోదీ ఆశయాలకు అనుగుణంగా సమాజానికి ఉపయోగపడే పనులు చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన జన్మదిన కానుక అని రామకృష్ణ స్పష్టం చేశారు.

**ఏ ఎంసీ వైస్ చైర్మన్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరాలు -- పండ్ల పంపిణీ**

కొండేపాటి రామకృష్ణ చొరవతో కొయ్యలగూడెంలో సన్ రైజ్ బ్లడ్ బ్యాంక్ మరియు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు ఆచరణాత్మక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మండల సబ్ ఇన్స్పెక్టర్ రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. కొయ్యలగూడెం ప్రకాశం కాలేజీలో రక్తదానం: కొయ్యలగూడెంలోని ప్రతిష్టాత్మక ప్రకాశం కాలేజీలో రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువతకు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను స్వయంగా వివరిస్తూ, ప్రాణాపాయంలో ఉన్నవారికి రక్తం ఎంత విలువైనదో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక వైద్యశాలలో అవగాహన కార్యక్రమం : కొయ్యలగూడెం ప్రాథమిక వైద్యశాల వద్ద రక్తదానంపై స్థానిక ప్రజలు, రోగులు మరియు యువతకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రక్తదానం చేయడం వల్ల ఎవరికీ ఎలాంటి హాని జరగదని, మరొకరి ప్రాణాలు కాపాడే గొప్ప అవకాశం దక్కుతుందని తెలియజేశారు. దాతలకు పండ్ల పంపిణీ : ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు కొండేపాటి రామకృష్ణ స్వయంగా పండ్లు (ఫ్రూట్స్) అందజేసి అభినందించారు.

**సాయంత్రం ఘనంగా ఆశీర్వాద దీపోత్సవ వేడుకలు**

గురువారం నాడు పగటిపూట సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీజేపీ నాయకులు, సాయంత్రం వేళ మరింత ప్రత్యేకంగా ముందుకు వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఘన విజయాలు సాధించాలని, దేశాన్ని మరింత ముందుకు నడిపించాలని ఆకాంక్షిస్తూ గురువారం సాయంత్రం నాడు కొయ్యలగూడెంలో ఆశీర్వాద దీపాలతో ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. దీపాల వెలుగుల మధ్య ప్రధానికి ఘన స్వాగతం/శుభాకాంక్షలు తెలుపుతూ, దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అంతేకాకుండా భారతదేశం అంతటా ఇలాంటి కార్యక్రమాలు జరగాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ ఆదర్శవంతమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన కొండేపాటి రామకృష్ణని స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, కాలేజీ విద్యార్థులు మరియు పెద్దఎత్తున ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. నేటి రాజకీయ నాయకులకు, యువతకు రామకృష్ణ అవలంబించిన ఈ సేవా దృక్పథం ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీర వరపు నివాస్, బీజేపి ఎస్టీ మోర్చా అంబాదాసుల భరత్, చిట్టిగాని రమేష్,మండల ఉపాధ్యక్షులు గోపాలరావు, ఎస్టీ మోర్చా ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ వంకా కాంచన మాల, కొయ్యలగూడెం ఉపాధ్యక్షులు తవ్వా గోపాల్, టౌన్ ప్రెసిడెంట్ సుంకర ప్రసాద్ అలాగే ఓబీసీ బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు చిటికెన రమేష్, యువ మోర్చా జిల్లా సెక్రటరీ పెనుమర్తి సురేష్ మరియు కూటమి నాయకులు పెండ్యాల రమాదేవి, ఆకుల అరుణ, చింతల వెంకట రమణ మరియు కొయ్యలగూడెం ప్రముఖ నాయుకులు ప్రజా ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ ప్రారంభించిన సెమీకాన్ ఇండియా--2026 కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించిన ఏపీ నిట్ ఆచార్యులు, విద్యార్థులు

తాడేపల్లిగూడెం ప్రతినిది, సెప్టెంబర్17 (ప్రజా వీక్షణం)

సెమీకండక్టర్ చిప్ తయారీకి ప్రపంచానికి కొత్త, విశ్వసనీయమైన ప్రదేశాలు అవసరమని, ఆ అవసరాన్ని తీర్చేందుకు భారత్ సిద్ధమవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. న్యూఢిల్లీలో గురువారం ఆయన ప్రారంభించిన సెమీకాన్ ఇండియా--2026 కార్యక్రమాన్ని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఆచార్యులు, విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్ సహకారంతో సంస్థ ప్రాంగణంలోని సెమినార్ హాలులో ప్రత్యేకంగా భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, భవిష్యత్ సాంకేతిక అవకాశాలపై ప్రధానమంత్రి ప్రసంగాన్ని ఆచార్యులు, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు. ఏపీ నిట్‌లో జరిగిన కార్యక్రమాన్ని సి2ఎస్ ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు, ఆచార్యులు డాక్టర్ కిరణ్ కుమార్ గుర్రాల, సహ-ప్రధాన పరిశోధకులు, ఆచార్యులు డాక్టర్ పులి కిషోర్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెమీకాన్ ఇండియా--2026 ద్వారా భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ, చిప్ డిజైన్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పరిశోధక విద్యార్థులకు సెమీ కండక్టర్ రంగంలో వస్తున్న నూతన అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ రంగం, చిప్ డిజైన్, తయారీ, పరిశోధనతో పాటు భవిష్యత్ సాంకేతిక అవకాశాలపై సెమీకాన్ ఇండియా--2026 కార్యక్రమం ఆచార్యులు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించిందని చెప్పారు. తమకు రూ కోటి విలువ చేసే సి2ఎస్ ప్రాజెక్ట్ మంజూరుచేయటంతో పాటు, భారత ప్రభుత్వం ఇప్పటికే ఏపీ నిట్ విద్యా సంస్థకు ఎంతో విలువైన డిజైన్ సాఫ్ట్వేర్లు, వివిధ రకాల ఎఫ్.పి.జి.ఏ బోర్డులు, పరికరాలను, విఎల్ఎస్ఐ చిప్ డిజైన్ కు తోడ్పడే పరికరాలను అందించిందని తెలిపారు.పరిశోధక విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని సెమీ కండక్టర్ తయారీ రంగానికి కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలను, చిప్ డిజైన్ పై అవగాహనను పెంపొందించుకోవాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ రోమియో, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.






## అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

బాపట్ల : సెప్టెంబర్ 17 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణం 17వ వార్డు అర్బర్‌పేటలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నవచైతన్య యాప్‌కు సంబంధించిన వివరాల పరిశీలనలో భాగంగా ఆయన అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులు, యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించి వారి యాక్టివిటీలు,విద్యాభ్యాసం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.పిల్లలకు అందుతున్న పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ,అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలపై కూడా ఆరా తీశారు



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

18 శుక్రవారం సెప్టెంబర్ 2026



www.prajaveekshanam.in

# పోలవరం ప్రాజెక్టు వద్ద ఉత్సాహపూరిత వాతావరణం...

## మంత్రి నిమ్మలను కలిసిన ఏపీ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

## - నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత: మంత్రి నిమ్మల రామనాయుడు

## - - పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ నాయకత్వం నిరంతరం శ్రమిస్తోందన్న బొరగం శ్రీనివాసులు

**- పోలవరం, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం):**

జాతీయ ప్రాజెక్టైన పోలవరం పనుల పరిశీలన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రివర్యులు నిమ్మల రామనాయుడుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ఘనంగా మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రాంతంలో పలు కీలక అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది .ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన మంత్రి నిమ్మల రామనాయుడుని కలిసిన సందర్భంలో... పోలవరం నియోజకవ ర్గ పరిధి లోని నిర్వాసితులు ఎదుర్కొం టున్న ఆర్ అండ్ ఆర్ (పునరావాస మరియు నిర్వాసితుల) సమస్యలను బొరగం శ్రీనివాసులు మంత్రి కి పూస గుచ్చినట్లు వివరించా రు. నిర్వాసితుల కు అందాల్సిన నష్టపరి హారం, వసతులు మరియు ఇతర పెండింగ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లా రు.ఈ సమస్యలపై సానుకూ లంగా స్పందించిన మంత్రి నిమ్మల



రామనాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వేగవంతానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అదేవిధంగా, నిర్వాసితుల సంక్షేమం, వారికి మెరుగైన పునరావాస కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, త్వరలోనే అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇస్తూ మంత్రి భరోసానిచ్చారు.ఈ మర్యాద పూర్వక భేటీలో మరియు ప్రాజెక్టు పరిశీలన కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా జీలుగుమిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రికి స్వాగతం పలికారు. వీరితో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు కూడా ఈ పర్యటనలో భాగస్వాములయ్యారు.

# స్వచ్ఛతకు వెలుగులు.... పరిశుభ్రతకు బాటలు

## కమిషనర్ ఏసుబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలుగులో స్వచ్ఛతా ప్రతిజ్ఞ

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

ఒకసారి వినియోగించి పారవేసే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తాడేపల్లిగూడెం స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం.ఏసుబాబు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ--2026లో భాగంగా తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కమిషనర్ చాంబర్‌లో క్యాండిల్ లైటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం.ఏసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కొవ్వొత్తులు వెలిగించి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు వెలుగునిచ్చే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతతో తాడేపల్లిగూడెం పట్టణాన్ని మరింత అందంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఇంట్లో నాలుగు చెత్త డబ్బాల విధానాన్ని పాటించి తడి, పొడి తదితర వ్యర్థాలను వేరు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# జాతీయ పోషణ మాసం 2026 ఘనవిజయం:...గట్టుగూడెం అంగన్వాడి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

## రక్తహీనత నివారణకు పౌష్టికాహారమే శ్రీరామరక్ష: అంగన్వాడి సూపర్వైజర్ వెంకాయమ్మ

## చిన్నారులు, గర్భిణీలే మన భవిష్యత్తు: గట్టుగూడెంలో ఘనంగా పోషణ మాస వేడుకలు

**టీ - నర్సాపురం సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా, టీ నర్సాపురం మండలం, చింతలపూడి ప్రాజెక్ట్ పరిధిలోని మక్కిన వారి గూడెం సెక్టార్, గట్టుగూడెం గ్రామంలో జాతీయ పోషణ మాసం 2026 కార్యక్రమం అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. అంగన్వాడి సూపర్వైజర్ ఎం. వెంకాయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్థులు, మహిళలు, అంగన్వాడి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ ఎం. వెంకాయమ్మ మాట్లాడుతూ.. మానవ శరీరానికి, ముఖ్యంగా చిన్నారులు మరియు గర్భిణీలకు పౌష్టికాహారం ఎంత ప్రాముఖ్యమైనదో వివరించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16వ తేదీన ఈ 'జాతీయ పోషణ మాసం' కార్యక్రమాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆమె గుర్తుచేశారు. సమాజంలో పోషకాహార లోపాన్ని పూర్తిగా నివారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు.గ్రామాల్లోని చిన్నారుల ఆరోగ్యంపై అంగన్వాడి కేంద్రాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని వెంకాయమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వరకు వయస్సున్న పిల్లలకు ప్రభుత్వం తరపున 'బాలామృతం' పంపిణీ చేయడంతో పాటు, వారానికి ఐదు రోజులు క్రమం తప్పకుండా ఉడకబెట్టిన గుడ్లను అందిస్తున్నారు. అలాగే అన్నం, పప్పు మరియు పోషకాలు నిండిన కూరగాయలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని రుచిగా, శుచిగా వండి పెడుతున్నారు. పిల్లలు శారీరకంగా ఎలాంటి ఎదుగుదల కనబరుస్తున్నారో తెలుసుకోవడానికి ప్రతి నెలా క్రమం తప్పకుండా వారి ఎత్తు మరియు బరువులను కొలుస్తూ, తదనుగుణంగా బలమైన ఆహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నట్లు ఆమె వివరించారు.తల్లుల ఆరోగ్యం బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందనే ఉద్దేశంతో గర్భిణీలు, బాలింతల కోసం ప్రత్యేక ఆహార ప్రణాళికను అమలు చేస్తున్నట్లు సూపర్వైజర్ తెలిపారు. ప్రతి గర్భిణీకి మరియు బాలింతకు రోజుకొక ఉడకబెట్టిన గుడ్డు, తాజా పాలు, అలాగే కాలానుగుణంగా లభించే పండ్లను క్రమం తప్పకుండా అందజేస్తున్నామని చెప్పారు. మహిళల్లో తరచుగా కనిపించే రక్తహీనత (అనీమియా) సమస్యను తరిమికొట్టేందుకు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలను తప్పనిసరిగా ఇస్తున్నట్లు తెలిపారు.శరీరానికి అవసరమైన వివిధ రకాల విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు సమపాళ్లలో



అందేలా ఐదు రకాల ఆహార పదార్థాలను అంగన్వాడి కేంద్రాల ద్వారా బాలింతలకు మరియు గర్భిణీలకు ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు. గుడ్డు, పాలు, పెరుగు, పప్పు దినుసులు, ఆకుకూరలు, బెల్లం, ఆకుపచ్చని కూరగాయలు, బీన్స్, పసుపు మరియు నారింజ రంగులో ఉండే క్యారెట్, గుమ్మడి కాయ, మామిడి పండ్లు, టమాటాలు, దానిమ్మ పండ్లు, బీట్రూట్, గోధుమలతో తయారైన బలవర్ధక ఆహారాన్ని తల్లులకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లులు, పిల్లలు నిత్య ఆరోగ్యంతో ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గట్టుగూడెం గ్రామ అంగన్వాడి టీచర్లు రమాదేవి, లక్ష్మి, జగదంబ తదితరులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామస్థులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించడంలో వీరు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు, తల్లులకు పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేసి వేడుకను విజయవంతం చేశారు.

# గణనాథుని సన్నిధిలో ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక సందడి...

**దేవరకద్ర, సెప్టెంబర్ 17 ప్రజా వీక్షణం**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో వినాయక మండపాలు భక్తులతో సందడిగా మారుతున్నాయి. నగరంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులు నాలుగో రోజు విశేష పూజలు అందుకున్నారు. మండపాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, నైవేద్యాలతో పాటు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నగరంలోని ఆరో వార్డు జర్నలిస్ట్ కాలనీ, ఏనుగొండలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద గురువారం సాయంత్రం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వైష్ణవి ఆర్ట్స్ అకాడమీ నృత్య కళాకారిణి కె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాలు కాలనీవాసులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలతో మండపం పరిసరాలు సందడిగా మారాయి.గణనాథుని దర్శించుకునేందుకు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.రానున్న రోజుల్లోనూ మండపం వద్ద మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# భక్తితో గణపతికి పూజలు..

**దేవరకద్ర, సెప్టెంబర్ 17 ప్రజా విక్షణం**

మహా గణపతికి నాల్గవ రోజుఅయినా గురువారం రాత్రి హైదరాబాదులోని కొత్తపేటలోని సెలూన్ లో ఏర్పాటు చేసిన మహా గణపతి విగ్రహానికి భక్తి శ్రద్ధతో ప్రియాంక, రియా, పూజ కార్యక్రమాలు చేశారు. గణపతికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అందులో పని చేసే సిబ్బంది వారు కూడా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతుల భూములకు భద్రతే లక్ష్యంగా 'మీ భూమి--మీ హక్కు' పాస్ పుస్తకాల పంపిణీ

## తాటియాకులగూడెం రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం)**



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పాస్ పుస్తకాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రైతులకు ఘనంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతుల భూములకు సంబంధించిన హక్కులు మరియు వివరాలు అత్యంత భద్రంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. రైతులకు పాస్ పుస్తకాలు అత్యంత కీలకమైనవని, భూమిపై వారి సర్వహక్కులను స్పష్టంగా తెలియజేసే ఈ పత్రాల పంపిణీ ద్వారా అన్నదాతలకు మరింత భరోసా కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్రాలను ముద్రించారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పద్ధతిని మార్చి వ్యక్తుల చిత్రాలకు బదులుగా అత్యున్నతమైన 'ప్రభుత్వ రాజముద్ర'ను ముద్రించే విధానాన్ని సముచితంగా అమలు చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వ పత్రాలు కేవలం ప్రజలకు, ముఖ్యంగా రైతులకు మాత్రమే చెందుతాయని, వాటిపై ప్రభుత్వ అధికారిక గుర్తింపు ఉండేలా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టం చేసిందన్నారు.అంతేకాకుండా, రైతుల భూములకు సంబంధించిన ఏ చిన్న సమస్యలనైనా సత్వరమే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులతో ఎప్పుడూ సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంత రైతులకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందేలా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ చర్యలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, డిటి పెద్దిరాజు, విఆర్వో పాషా, కూటమి నాయకులు బందారు అనిల్ కుమార్, రూపా సత్యనారాయణ, కొప్పుల శ్రీకాంత్, పద్దం వెంకటకృష్ణ, రాయి సుబ్బారావు, గంధం వెంకటేశ్వరరావు, వనమా రాంబాబు, కోడెల్లి చిన్ని, మామిళ్ల అప్పారావు, చప్పిడి హరికృష్ణ, మేకల మంగరాజు, మామిళ్ల బలరాం, సిరిబత్తుల స్వామి, గణేష్, తొమ్మిదేళ్ల దుర్గాప్రసాద్, కుంజా రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వాద దీపాన్ని వెలిగించిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఉమారాజు..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజావీక్షణం**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గురువారం రాత్రి ఆశీర్వాద దీపాన్ని ఇంటి వద్ద భారతీయ జనతా పార్టీ దేవరకద్ర మున్సిపాలిటీ 4వార్డ్ కౌన్సిలర్ ఉమారాజు, వెలిగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జన్మదినాన్ని పురస్కరించుకొని సంపూర్ణ ఆశీర్వాద దీపం వెలిగించడం జరిగింది. ఆ గణనాథుని మరియు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురా రోగ్యాలను ఆశీస్సుల తో మోదీ,కి సుఖసంతోషాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# గుంటూరు,నరసరావుపేట,సత్తెనపల్లిలో ఒక్క రూపాయికే పార్టీ టిక్కెట్ ఫ్లెక్సీల ఏర్పాటు

**గుంటూరు : సెప్టెంబర్ 17 ( ప్రజా వీక్షణం )**

నవతరం పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు,నరసరావుపేట,సత్తెనపల్లి లలో గురువారం ఒక్క రూపాయికే పార్టీ టిక్కెట్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు .కార్పొరేషన్,మునిసిపాలిటీ,బస్టాండ్,రైల్వే స్టేషన్ ల వద్ద ఈ ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారు.రాబోయే మునిసిపల్ ఎన్నికలలో సామాన్యుడికి నవతరం పార్టీ నుండి ఒక్క రూపాయికే పార్టీ టిక్కెట్ ( బీ – ఫారం ) ఇస్తామని పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం తెలిపారు.గుంటూరు,నరసరావుపేట,సత్తెనపల్లి లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఆయన పరిశీలించారు.మేయర్,చైర్మన్,కార్పొరేటర్,కౌన్సిలర్ అభ్యర్ధులు బీ – ఫారం కేవలం ఒక్క రూపాయి చెల్లించి పొందవచ్చు అని తెలిపారు.రాబోయే మునిసిపల్ ఎన్నికలలో నవతరం పార్టీ సత్తా చాటుతామని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు.నవతరం పార్టీ నేతలు షేక్ రజాక్,బత్తుల అనిల్ లు ఫ్లెక్సీల ఏర్పాట్లను పర్యవేక్షించారు.




# మాధవాని కుంటలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం





**పటాన్ చేరు : సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

మాధవాని కుంటలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులు ముమ్మరం వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగం గా శుభ్రతకు ప్రాధాన్యం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాధవాని కుంట వద్ద పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నిమజ్జన ప్రాంతం లో పేరుకు పోయిన చెత్తాచెదారం, మట్టి తొలగిస్తూ సిబ్బంది శుభ్రత పనులు చేపట్టారు.కుంట పరిసరాల్లో నీటిని జల్లుతూ నిమజ్జన ప్రాంతాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టారు. కుంట చుట్టూ ఉన్న రక్షణ కంచెలు, నడకదారి ప్రాంతాలను శుభ్రం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ జవాన్ హరీష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో మెరవాలి.. పునీత్‌కు ఎమ్మెల్యే శ్రీనివాస్ బొలిశెట్టి అభినందనలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

అండర్--14 సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరిచి ఆంధ్రప్రదేశ్ సబ్‌జూనియర్ జట్టు తుది శిక్షణకు ఎంపికైన పునీత్‌ను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న వయసులోనే బాస్కెట్‌బాల్‌లో ప్రతిభను చాటుతూ రాష్ట్ర జట్టు తుది శిక్షణకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. క్రీడల్లో రాణించాలంటే ప్రతిభతో పాటు క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదల ఎంతో అవసరమని తెలిపారు. పునీత్ తన ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని జాతీయ స్థాయి పోటీల్లో కూడా సత్తా చాటి ఆంధ్రప్రదేశ్‌కు, తాడేపల్లిగూడానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నాయని చెప్పారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను వారికి ఇష్టమైన క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి ప్రోత్సహించాలని సూచించారు. పునీత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, దువ్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థి కే మహేష్‌కు ఆర్థిక భరోసా..

**వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థికి రూ. 25 వేల విరాళం అందజేత!**

**పేద విద్యార్థి పాలిట ఆపద్బాంధవుడు!.....పాతూరి వెంకటేశ్వరరావు:**

**అప్పలరాజు గూడెం సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పెద్ద తాడేపల్లిలోని వాసవి ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఇంజనీరింగ్ చదువుతున్న కే మహేష్ అనే విద్యార్థిది చాలా పేద కుటుంబం. ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో, ఫీజులు కట్టడానికి మరియు చదువు ఖర్చులకు డబ్బులు లేక మహేష్ ఎంతో ఇబ్బంది పడుతున్నాడు. కాలేజ్ ఫీజులు చెల్లించడానికి మరియు రోజువారీ చదువు ఖర్చులకు సైతం డబ్బులు లేక ఆ యువకుడు తీవ్రమైన మనోవేదనను ఎదుర్కొన్నాడు.ఈ విషయం తన స్నేహితులు ద్వారా తెలుసుకున్న ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం, అప్పలరాజు గూడెం గ్రామానికి చెందిన పాతూరి వెంకటేశ్వ రరావు ఆ విద్యార్థిని ఆదుకోవడానికి ముందుకొచ్చారు. పేదరికం కారణం గా ఏ విద్యార్థి చదువు కూడా ఆగిపోకూడదనే మంచి ఉద్దేశంతో, వెంకటేశ్వరరావు మహేష్ కు రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు) నగదును సాయంగా అందించారు.ఈ విరాళం తన చదువుకు చాలా ఉపయోగపడుతు oదని, తన చదువును నిరంతరంగా కొనసాగించడానికి ఇది ఎంతో తోడ్పడుతుందని మహేష్ సంతోషం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకుని, తమ బిడ్డ భవిష్యత్తుకు బాటలు వేసిన పాతూరి వెంకటేశ్వరరావుకి మహేష్,కుటుంబ సభ్యులు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద విద్యార్థి భవిష్యత్తు కోసం ఉదార స్వభావంతో దాత ముందుకు రావడం పట్ల స్థానికులు, శ్రేయోభిలాషులు ఆయనను అభినం దించారు. సమాజంలో ఇలాం టి దాతలు ముందుకు వస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థుల కలలు సాకారమవుతాయని పలువురు కొనియాడారు.



# గోదావరి నదిలో విషాదం.. స్నానం చేస్తూ పదవ తరగతి విద్యార్థి గల్లంతు

**కుక్కునూరు సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం):**



గోదావరి నదిలో జరిగిన ఒక ప్రమాదంలో పదవ తరగతి చదువుతున్న బాలుడు గల్లంతయ్యాడు. సరదాగా స్నానానికి వెళ్లిన ఆ బాలుడు నీటి ప్రవాహంలో చిక్కుకుపోవడంతో, ఆ కుటుంబంలో మరియు అల్లిగూడ గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.అల్లిగూడ గ్రామానికి చెందిన బూరం పాల్రాజ్ (16) గుంటూరులోని బాష్యం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. గురువారం మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు పాల్రాజ్ తన స్నేహితులు తానికొండ సతీష్, మద్దిబోయిన మణికంఠ, పేకేటి బాబీలతో కలిసి పెదరావిగూడెం శివాలయానికి వెళ్లారు. దర్శనం అనంతరం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో వారంతా సమీపంలోని పెదరావిగూడెం పుష్కర్ ఘాట్‌కు చేరుకున్నారు.అక్కడ పాల్రాజ్, మణికంఠ ఇద్దరూ నదిలోకి దిగి స్నానం చేస్తుండగా.. కొద్దిసేపటి తర్వాత మణికంఠ నది నుండి ఒడ్డుకు వచ్చాడు. పాల్రాజ్‌ను కూడా వెంటనే రావాలని కోరినా అతను రాకపోవడంతో, కొద్దిసేపటికి అతను నీటిలో కనిపించకుండా పోయాడు. దీంతో స్నేహితులు భయాందోళనకు గురై,




పాల్రాజ్ నీటి ప్రవాహంలో గల్లంతైనట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న వెంటనే కుక్కునూరు పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నదిలో నీటి లోతు మరియు ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రస్తుతం స్థానికులు, మత్స్యకారులు మరియు సహాయక సిబ్బంది సహకారంతో బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సెలవులకు ఇంటికి వచ్చిన కొడుకు ఇలా నదిలో గల్లంతు కావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# గణేష్ నిమజ్జనంపైలి వీరులపాడు పోలీసుల సూచనలు

**వీరులపాడు సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు: గణేష్ నిమజ్జన ఊరేగింపుల నేపథ్యంలో వీరులపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల కమిటీ సభ్యులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతలు, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై పలు సూచనలు చేశారు.పోలీసులు నిర్దేశించిన మార్గాల్లోనే ఊరేగింపులు నిర్వహించాలని, రాత్రి 10 గంటల్లోపు నిమజ్జనం పూర్తి చేయాలని సూచించారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌లకు దారి ఇవ్వాలని తెలిపారు. డీజేలు, రాజకీయ, రెచ్చగొట్టే పాటలు, వివాదాస్పద నినాదాలు, మతాలు--కులాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసే ప్రసారాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు డీజే సౌండ్ సిస్టమ్‌లపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం సేవించడం, గొడవలు చేయడం, ప్రజలకు అసౌకర్యం కలిగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. కమిటీలు వాలంటీర్లను ఏర్పాటు చేసి పోలీసులకు సహకరించాలని కోరారు.



# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**బిజెపి నాయకులు మద్దు బాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్సాహంగా వేడుకలు**

**- కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు మరియు నాయకులు**

**కొయ్యలగూడెం సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం)**



భారతదేశ ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో నిలబెడుతూ, ఎన్నో చారిత్రాత్మక సంస్కరణలతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు కొయ్యలగూడెంలో అత్యంత ఘనంగా జరిగాయి. బిజెపి నాయకులు, బయనగూడెం సొసైటీ అధ్యక్షులు మద్దు బాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మద్దు బాల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో దేశ ప్రజలకు అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు అందుతున్నాయని కొనియాడారు. స్వచ్ఛభారత్, పీఎం ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ వంటి పథకాలతో పాటు, త్రివిధ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, సాహసోపేతమైన సర్జికల్ స్ట్రైక్స్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రజలకు వివరించారు.సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పారేపల్లి రామారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టాన్ని అమలు చేస్తూ రాజధాని అమరావతికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతీయ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తీసుకొచ్చేలా ప్రధాని మోడీ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో భాగంగా నాయకులంతా కలిసి ఘనంగా కేక్ కట్ చేసి, అక్కడున్న వారికి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పారేపల్లి రామారావు, శ్రీనివాస్, బిజెపి నాయకులు బాలమ్ నరేష్, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కటికి రాధాకృష్ణ, ఏసుబాబు, డాక్టర్ వెంకట్, బాలన్ గంగాధర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
18 శుక్రవారం సెప్టెంబర్ 2026
9
www.prajaveekshanam.in

# వైద్య చికిత్సకు భరోసా.. ముఖ్యమంత్రి సహాయ నిధి

## ప్రతి కుటుంబానికి అండగా సంక్షేమ ప్రభుత్వం

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులుపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన కవి మంజుషకు రూ.6,55,441, పెనుమోలు వెంకట్రావుకు రూ.54,003 విలువైన చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడం, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తుందని చెప్పారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు., ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.





# ఓటర్ల వివరాల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి.....

## అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు కావాలి.. బి ఎల్ ఓ అధికారులకు సర్పంచ్ కోట వేణుగోపాల్ స్పష్టమైన ఆదేశాలు...

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 17 (ప్రజావీ క్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామపంచాయతీ లోని ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా సర్పంచ్ కోట వేణుగోపాల్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు ఓటర్ల వివరాల పరిశీలన, మ్యాపింగ్ ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక సూచనలు చేశారు. గతంలో దరఖాస్తుల నమోదులో చోటుచేసుకున్న పొరపాట్ల కారణంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు ప్రస్తుతం నోటీసులు అందుతున్న నేపథ్యంలో, నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులను సర్పంచ్ ఆదేశించారు. గ్రామంలో అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు వివరాలు కూడా మ్యాపింగ్‌లో మిగిలిపోకూడదని, ప్రతి ఓటరు వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో ప్రతి అర్హుడి వివరాలు సక్రమంగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని సర్పంచ్ వేణుగోపాల్ పేర్కొన్నారు. ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేలా అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు నమోదు కావాలి.. ఒక్క ఓటరు కూడా మిగిలిపోకూడదు అనే లక్ష్యంతో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో వంద శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యే వరకు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు హరీష్, వెంకటేష్, బూత్ స్థాయి అధికారులు శ్రీదేవి, లక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కిడ్నీ సమస్యతో కొట్టుమిట్టాడిన బాలుడికి ప్రభుత్వ వైద్యం అండ.....

## మూడేళ్ల ఆకాష్‌కు సకాలంలో ఉచిత చికిత్స.. వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో మెరుగుపడుతున్న ఆరోగ్యం....

**సిరిపూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 17 (ప్రజా వీ క్షణం న్యూస్ )**

కుమురంభీం ఆసిఫాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తీవ్ర కిడ్నీ సమస్యతో పాటు శరీరం, ముఖం వాపుతో ఆసుపత్రికి వచ్చిన మూడేళ్ల బాలుడికి ప్రభుత్వ వైద్యులు సకాలంలో స్పందించి ఉచితంగా చికిత్స అందించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక శ్రద్ధతో బాలుడి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం మెరుగుపడుతోంది. జైనూర్ మండలం బాపుగూడెం గ్రామానికి చెందిన సిదాం శ్రీకాంత్ కుమారుడు సిదాం ఆకాష్ (3) అనారోగ్యంతో కుమురంభీం ఆసిఫాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చాడు. బాలుడి పరిస్థితిని పరిశీలించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బాలుడిని వెంటనే ఆసుపత్రిలో చేర్పించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన చికిత్స అందించారు. చికిత్సకు ఆకాష్ సానుకూలంగా స్పందిస్తున్నాడని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని వెల్లడించారు.

**ఉచిత వైద్యంతో కుటుంబానికి భరోసా**

తమ కుమారుడికి సకాలంలో మెరుగైన వైద్యం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందికి ఆకాష్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు




తెలిపారు. అత్యవసర సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందడం తమ కుటుంబానికి ఎంతో భరోసానిచ్చిందని పేర్కొన్నారు.

**ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు**

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సకాలంలో వైద్యం.. నిరంతర పర్యవేక్షణ.. ఉచిత చికిత్సతో మూడేళ్ల బాలుడి ఆరోగ్యం మెరుగుపడుతుండటం ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు భరోసా కలిగించేలా నిలిచింది.

# టీ. నరసాపురం మండలంలో అత్యంత వైభవంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు మండల పాక్స్ చైర్మన్ జోనుబోయిన సోంబాబు ఆధ్వర్యంలో ఘనంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం

**టీ. నరసాపురం, సెప్టెంబర్ 17:(ప్రజా వీక్షణం)**

దేశ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు టీ. నరసాపురం మండలం, టీ. నరసాపురం గ్రామ పంచాయతీలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. టీ. నరసాపురం పాక్స్ చైర్మన్, మరియు మాజీ సర్పంచ్ అయిన జోనుబోయిన సోంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా రూపుదిద్దుకుంది. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన ప్రత్యేక 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం ద్వారా గ్రామస్థులు మరియు పార్టీ శ్రేణులు దీపాలు వెలిగించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రజల ఆశీస్సులు, ఆయురారోగ్యాలతో నరేంద్ర మోదీ మరిన్ని సంవత్సరాలు దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రముఖ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కదలివచ్చి పాల్గొన్నారు. ముఖ్యంగా టీ. నరసాపురం మండలం రైతు అధ్యక్షులు కిలారు సాంబశివరావు, పోలవరం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాచబంటు వేములయ్య, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వరరావు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే, టీ. నరసాపురం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జోనుబోయిన శేషారావు, పోలవరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ జోనుబోయిన వీర్రాజు, నాయకులు ఆల వెంకట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా వేడుకలను విజయవంతం చేయడమే కాకుండా, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.



# పోలవరంలో ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ!





## ప్రజాసేవలో రికార్డుస్థాయిలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అట్టహాసంగా దీపోత్సవం

## పోలవరం నియోజకవర్గ కేంద్రంలో టీడీపీ, బీజేపీ కూటమి నాయకుల ఘన నివాళి

## ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు

**పోలవరం, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం):**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో మరియు ప్రజాసేవలో విజయవంతంగా అరుదైన 25 సంవత్సరాల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే ఆయన76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మరియు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కదలివచ్చి ప్రధాని మోడీకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ రెండున్నర దశాబ్దాల (25 ఏళ్లు) నిరంతర ప్రజా సేవకు, దేశ సమగ్ర అభివృద్ధికి కృతజ్ఞతగా పోలవరం ప్రధాన కూడలిలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి, కాంతుల ప్రదర్శనతో వేడుకలను ప్రారంభించారు. ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. దేశానికి ఆయన అందిస్తున్న సుపరిపాలన, సంస్కరణలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. అలాగే ఈ వేడుకల్లో పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మరియు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడుతూ.. గుజరాత్ ముఖ్యమంత్రి నుండి ప్రపంచ దేశాలు సైతం గర్వించదగ్గ రీతిలో దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సాగిస్తున్న ప్రస్థానం అసాధారణమని ప్రశంసించారు. అంకితభావం, దశాబ్దాల పాటు ఎలాంటి మచ్చ లేని పాలన అందించడంలో ఆయన అందరికీ ఆదర్శప్రాయులని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్ సమన్వయంతో పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తపన చౌదరి, బీజేపీ నియోజకవర్గ ఏఎం సీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ, బీజేపీ నాయకురాలు ఎస్టీ మోర్చా కార్యదర్శి వంకా కాంచనమాల,స్థానిక జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నాయకులు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, లీడర్లు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

# ఆశీర్వాద దీపాన్ని వెలిగించిన నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజావీక్షణం**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గురువారం రాత్రి ఆశీర్వాద దీపాన్ని ఇంటి వద్ద నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, వెలిగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జన్మదినాన్ని పురస్కరించుకొని సంపూర్ణ ఆశీర్వాద దీపం వెలిగించడం జరిగింది. ఆ గణనాథుని మరియు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురా రోగ్యాలను ఆశీస్సులతో మోదీ,కి సుఖసంతోషాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని మనస్ఫూర్తిగా ఆయన కోరారు.



ప్రజావీక్షణం దినపత్రిక

# అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజావీక్షణం**




వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నాల్గవ రోజు అయిన గురువారం రాత్రి స్థానిక అంబేద్కర్ కాలనీ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చంద్రయ్య కుటుంబ సభ్యులు వినాయక విగ్రహానికి పూజలు చేసి అక్కడ ఏర్పాటు చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని దీనిని భక్తులు కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కొరారు. తదుపరి సంఘం తరపున ఒక మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే నియోజకవర్గ ప్రగతికి పునాది

పెంటపాడు మండలంలో రూ1.10 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

పెంటపాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**



తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పెంటపాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి తెలిపారు. పెంటపాడు మండలంలోని బి.కొండెపాడు, వల్లూరుపల్లి, దర్శిపరు, మీనవలూరు, చింతపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ 1.10 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణాలకు ఆమె గురువారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టబోయిన వెంకటలక్ష్మీ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని కొనియాడారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచనలతో ఆయా గ్రామాల్లోని కూటమి నాయకులను కలుపుకుని ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. పనుల ప్రాధాన్యతను బట్టి దపదపాలుగా నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. కూటమిలోని జనసేన, తెదేపా, బిజెపి నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంకా మోగిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు ఇప్పటికే ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమల్లోభాగంగా పింఛన్లకు దరఖాస్తులు కోరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేస్తామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ప్రగతికి నిలయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకుసాగుతున్నామని చెప్పారు. గ్రామాల అభివృద్దే నియోజకవర్గ ప్రగతికి పునాది అని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం బలోపేతమవుతుందని తెలిపారు. నియోజకవర్గాలు అభివృద్ధి చెందడం ద్వారా జిల్లాలు, రాష్ట్రం సైతం పురోగతి దిశగా ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నాయకత్వంలో తామంతా కష్టపడి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం కోసం కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పుల్ల బాబి, మైలవరపు పెదబాబు, ద్వారకాతిరుమల దేవస్థానం బోర్డు సభ్యురాలు కసిరెడ్డి మధులత, ఎంపీడీవో ముప్పిడి వెంకటేష్, వైస్ ఎంపీపీ ముప్పిడి సరోజినీ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతి రాజ్ హౌసింగ్ ఏఈలు హేమంత్ సూరి చంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు డి.శ్రీనివాస్, బి.సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వంజిరిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ లక్ష్మి.. పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు...

**సిర్పూర్ కాగజనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజావీ క్షణం న్యూస్ )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వంజిరి గ్రామపంచాయతీ లోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వంజిరి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గౌత్రే లక్ష్మి(గోపాల్ )జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ప్రాధాన్యతను గుర్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమాన్ని, రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రజలు చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు ఓం ప్రకాష్, గ్రామ కార్యదర్శి శ్వేతా రాణి, అంగన్వాడీ కార్యకర్త వెంకటలక్ష్మి, సెర్ప్ సిబ్బంది రాజేశ్వర్, రాంచందర్తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణతో వంజిరి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.




# బాలానగర్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

-- అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

-- పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు సులభంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-- కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అధ్యక్షుడు బండి రమేష్

**బాలానగర్ : సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బాలానగర్ డివిజన్‌లో గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బాలానగర్ ప్రధాన రహదారిపై కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వినాయకనగర్‌లోని రేషన్ దుకాణం వద్ద ఏఎస్ఓ కళ్యాణ్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు చేరాలన్నదే లక్ష్యం. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా, వేగంగా, పారదర్శకంగా అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పార దర్శకతను మరింత పెంచడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సురక్షితమైన, మార్పులు చేయడం కష్టమైనా స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు పేర్కొన్నారు.కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని బండి రమేష్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.



**-- రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు........**

ఏఎస్ఓ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కొత్త కార్డుల ద్వారా అదనంగా 61.09 లక్షల మందికి ఆహార భద్రత లభించిందన్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరిందని, వీటి ద్వారా సుమారు 3.42 కోట్ల మంది ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం పొందనున్నారని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు.పెద్ద సంఖ్యలో నాయకులు, ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏ–బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మదన్ మోహన్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎరుపుల మహేందర్, సదా గౌడ్, జల్లా శివ, బి.ఎస్.ఎస్. కుమార్, నాయకురాళ్లు రేణుక, పద్మావతి, శ్వేత, ఊర్మిళ, సాయి భారతి, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంతో బాలానగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బోయిన పల్లి: సెప్టెంబర్ 17(ప్రజా వీక్షణం)**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు ఫతేనగర్ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయకుడి సన్నిధిలో భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. అనంతరం వివిధ వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం అందించి, నిర్వాహకులను అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఫతేనగర్ డివిజన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, యువకులు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# త్యాగాల పోరాట ఫలితమే తెలంగాణ హైదరాబాద్ విలీనం

-- సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారు: సీపీఐ నేత జి. కృష్ణ

**బోయిన పల్లి: సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**




సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో తెలంగాణ విలీనం దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీనగర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ శ్రీనగర్ శాఖ కార్యదర్శి కె. మనోచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను స్మరించుకుంటూ అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రజల హక్కులు, భూమి, స్వేచ్ఛ కోసం సాగిన చారిత్రాత్మక పోరాటమని పేర్కొన్నారు. అప్పటి దోపిడీ వ్యవస్థకు, జమీందారులు, జాగీర్దారులు, పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రైతులు, పేదలు, కూలీలు ఐక్యంగా ఉద్యమించారని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు ఐదు వేల మంది అమరుల త్యాగాలు ఉన్నాయని, వారి ప్రాణత్యాగాల స్ఫూర్తితోనే ఉద్యమం ముందుకు సాగిందని జి. కృష్ణ అన్నారు. ఈ పోరాటం ద్వారా పేదలు, భూమిలేని నిరుపేద కుటుంబాలకు పెద్దఎత్తున భూములు పంచిన చారిత్రక పరిణామం చోటుచేసుకుందని పేర్కొన్నారు. దోపిడీ, వెట్టిచాకిరీ, సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజలు ఎన్నో కష్టాలు, హింసలు ఎదుర్కొంటూ పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా సాగిన ప్రజా ఉద్యమాలు, రైతాంగ పోరాటాల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన చారిత్రక ఘట్టం చోటుచేసుకుందని ఆయన వివరించారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని జి. కృష్ణ అన్నారు. తెలంగాణ చరిత్రలో రైతాంగ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్న ఆయన, ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, దోపిడీ నిర్మూలన కోసం కమ్యూనిస్టు ఉద్యమం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దావీద్, గంగన్న, రాములు, పెంటయ్య, ఉమాదేవి, బాలయ్య తదితర సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు కార్యక్రమం సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుల త్యాగాలను స్మరించుకున్నారు

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
18 శుక్రవారం సెప్టెంబర్ 2026
www.prajaveekshanam.in

# విద్యతో పాటు విలువల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలి....

## క్రమశిక్షణ, నైతికత, సామాజిక బాధ్యతతో విద్యార్థులను తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ కె.హరిత....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 17 (ప్రజావీక్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఎం గార్డెన్ లో విద్యార్థులకు పాఠ్యాంశాలపై అవగాహన కల్పించడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి మంచి లక్షణాలను పెంపొందించే విధంగా విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని ఎస్.ఎం. గార్డెన్‌లో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, ట్రస్మా రాష్ట్ర ప్రతినిధి శివరాత్రి యాదగిరితో కలిసి కలెక్టర్ కె.హరిత హాజరయ్యారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ విద్యా సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, వారి సామర్థ్యాలను వెలికితీసేలా ఉపాధ్యాయులు బోధన కొనసాగించాలని అన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.విద్యార్థులను కేవలం మంచి మార్కులు సాధించే వారిగా కాకుండా మంచి వ్యక్తిత్వం కలిగిన, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే విద్య యొక్క అసలు లక్ష్యమని ఆమె అన్నారు. ఇందుకోసం పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఄఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రతినిధులు యాదగిరి శేఖర్‌రావు, కిషన్‌రావు, భూషణం, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం అభివృద్ధికి మంత్రి నిమ్మల రామా నాయుడుతో భేటీ అయిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## సాగునీరు, నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక చర్చ.... పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హామీ

పోలవరం, సెప్టెంబర్ 17:(ప్రజా వీక్షణం)

పోలవరం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అడుగులు ముందుకెళ్తున్నారు. నియోజకవర్గంలో ఆగిపోయిన మరియు కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతం చేసే దిశగా ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగానే, అధికారిక పర్యటన నిమిత్తం పోలవరం విచ్చేసిన రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడును ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలిసి, సుదీర్ఘంగా సమావేశమయ్యారు.ఈ సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలు, ప్రజల సమస్యలపై లోతుగా చర్చించారు. ప్రధానంగా వ్యవసాయ రంగానికి జీవనాధారమైన సాగునీటి వసతుల మెరుగుదలపై ఇరువురు నేతలు చర్చించారు. నియోజకవర్గంలోని ప్రతి అర్నుతుకూ సాగునీరు అందేలా కాలువల ఆధునీకరణ, ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.అలాగే, పోలవరం ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేకంగా చర్చ జరిపింది. ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, పునరావాస కాలనీల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాల గురించి మంత్రికి వివరించారు. నిర్వాసితులకు త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇవేకాకుండా, నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, విద్యుద్దీకరణ వంటి కనీస సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారుఎమ్మెల్యే చిర్రి బాలరాజు లేవనెత్తిన ప్రతి అంశాన్ని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్వీకరించారు. పోలవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫునుంచి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. మంత్రి ఇచ్చిన ఈ హామీతో పోలవరం నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానిక ప్రజలు మరియు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# తుర్లపాడు గ్రామ శివారు కొత్త కంచల గ్రామంలో లో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం

చంద్రల్లపాడు సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా చంద్రల్లపాడు మండలం కొత్త కంచల గ్రామంలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల పోషకాహారం, ప్రేమతో కూడిన సంరక్షణ, చిన్నారుల మెదడును చైతన్యపరిచే ఆటపాటల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో తాజా, వేడి, పోషక విలువలతో కూడిన భోజనం అందిస్తున్నట్లు వివరించారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి మూడు సంవత్సరాల వయస్సు వరకు ఇంటి వద్దే పిల్లలకు మంచి పోషకాహారం,ప్రేమతో కూడిన సంరక్షణ, ప్రారంభ ప్రేరణ అందించడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సానుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. అలాగే నవచేతన కార్యక్రమం ద్వారా చిన్నారుల అభివృద్ధిపై అవగాహన కల్పించారు.గర్భిణులు,బాలింతలు సరైన ఆహారాన్ని సరైన సమయంలో తీసుకోవాలని సూచించారు.పోషకాహార లోపం కారణంగా తల్లుల్లో రక్తహీనత, ముందస్తు ప్రసవం, తక్కువ బరువుతో శిశువులు జన్మించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో చింతలపాడుసెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి,అంగన్వాడి కార్యకర్త శారద, లబ్ధిదారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గణనాథుని సన్నిధిలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 24వ సంవత్సరం గణేష్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నవితరణ

నందిగామ సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఘనంగా గణేష్ ఉత్సవాలు నందిగామ: పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ సెంటర్‌లో సీతారామాంజనేయ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో 24వ సంవత్సరం నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.కూటమి నేతలతో కలిసి గణేష్ మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సౌమ్య విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రజలు, వ్యాపారులు, భక్తులతో ఆప్యాయంగా ముచ్చటించారు.అనంతరం గణేష్ ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సీతారామాంజనేయ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం 24 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులు,ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



# వినాయక విగ్రహాలకు పూజలు చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి..

దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు అయిన గురువారం రాత్రి స్థానిక తీగలప్ప కట్ట వద్ద, ముదిరాజ్ సంఘం మహా గణపతి, అలాగే శివాజీ నగర్ లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలకు మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, భక్తి శ్రద్ధతో పూజ చేశారు. ప్రజలు అందరు కూడా గణపతి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. తదుపరి ఆయనను శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ యూత్ సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.





# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు.

కంచికచర్ల సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లా నందిగామ విశ్వకర్మ జయంతి సందర్భంగా కంచికచర్ల మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కాలవ మహేష్ బాబు నేతృత్వం వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు కాలవ మహేష్ బాబు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో సృష్టి కర్తగా విశ్వకర్మను పరిగణిస్తారు అధర్వణ వేదంలో ఆహార ప్రదాతగా పేర్కొంటారు. పురుష సూక్తంలో విరాట పురుషుడిగా కీర్తి గడించాడు సహస్ర బాహుగా, సహస్ర చక్షుగా, సహస్ర పాదుడుగా, సహస్ర ముఖుడిగా అన్ని వేదాల్లోనూ ప్రస్తావించిన వ్యక్తి విశ్వకర్మ. విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచామని ఈ సందర్భంగా విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను అన్ని రకాల నిర్మాణ కార్మికులకు వివరించారు నిర్మాణ రంగంతో పాటు వివిధ వృత్తులకు విశ్వకర్మను ఆదిగురువుగా భావిస్తామని భారతదేశ మేడే ని విశ్వకర్మ జయంతి రోజున జరుపుకోవాలని మండల బీజేపీ అధ్యక్షులు కాలవ మహేష్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కాలవ మహేష్ బాబు,మండల ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి నాగరాజు, జిల్లా ఎస్సీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ వడపల్లి విజయబాబు, జిల్లా మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ దేవరకొండ రమాదేవి, భారతీయ జనతా పార్టీ నాయకులు గుదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు



# తక్కెల్లపాడులో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం

నందిగామ సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం తక్కెల్లపాడు గ్రామంలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల పోషకాహారం, ప్రేమతో కూడిన సంరక్షణ, చిన్నారుల మెదడును చైతన్యపరిచే ఆటపాటల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో తాజా, వేడి, పోషక విలువలతో కూడిన భోజనం అందిస్తున్నట్లు వివరించారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి మూడు సంవత్సరాల వయస్సు వరకు ఇంటి వద్దే పిల్లలకు మంచి పోషకాహారం, ప్రేమతో కూడిన సంరక్షణ, ప్రారంభ ప్రేరణ అందించడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సానుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. అలాగే నవచేతన కార్యక్రమం ద్వారా చిన్నారుల అభివృద్ధిపై అవగాహన కల్పించారు.గర్భిణులు, బాలింతలు సరైన ఆహారాన్ని సరైన సమయంలో తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం కారణంగా తల్లుల్లో రక్తహీనత, ముందస్తు ప్రసవం, తక్కువ బరువుతో శిశువులు జన్మించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మీఖలు లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్త బి. దివ్య, హెల్పర్లు, లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు

## ప్రజలందరికీ సుఖశాంతులు, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలి: అడ్వకేట్ కురగంటి రాంబాబు

నందిగామ సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)



ఎన్టీఆర్ జిల్లా నందిగామ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలందరికీ అడ్వకేట్ కురగంటి రాంబాబు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు సృష్టి, నిర్మాణం, శిల్పకళ, సాంకేతిక నైపుణ్యాలకు ప్రతీకగా నిలుస్తారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో శ్రమజీవులు, కళాకారులు, వృత్తి నిపుణులు, శిల్పకారులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతకు ప్రాధాన్యతను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ నిర్మాణంలో వివిధ వృత్తుల వారు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు.ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని విరాట్ విశ్వకర్మను ప్రార్థిస్తున్నట్లు అడ్వకేట్ కురగంటి రాంబాబు తెలిపారు.

# గణేష్ మండపాల వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

## -- హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని వందేమాతరం గీతాలాపన

**బాలానగర్, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఇచ్చిన పిలుపు మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్‌లోని గణేష్ మండపాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, పూర్తి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బాలానగర్ డివిజన్ కమిటీ పేర్కొంది. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి కార్యక్రమాలతో పాటు దేశభక్తి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశంక్, ఆశ్రిత, తరుణి, చరణ్, సాయి గణేష్, చొటు, శ్రీహారిణి, సాయి గాయత్రి, లోపాముద్ర, శ్రీవర్ధన్, హారిణి, మోహన్ తదితరులు పాల్గొంటున్నారు. యువతను సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తూ, పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు లంబోదర యువజన సంఘం కృషి చేస్తోంది. యువత ఐక్యంగా ముందుకు సాగుతూ సమాజహితం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు



# త్యాగాల స్ఫూర్తిని చాటిన తెలంగాణ విమోచనం...

## బారెగూడలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ వేణుగోపాల్....

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 17 (ప్రజావీక్షణం న్యూస్ )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలం బారెగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట వేణుగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక నిర్ణయం తీసుకుని 1948లో 'ఆపరేషన్ పోలో' చేపట్టారని తెలిపారు. సెప్టెంబర్ 17, 1948న నిజాం సైన్యం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని పేర్కొన్నారు.తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం, వారి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ వేణుగోపాల్ అన్నారు. చారిత్రక ఘటనల ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు హరీష్, వెంకటేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మహాగణపతికి దీపారాధన కార్యక్రమం..

**దేవరకద్ర సెప్టెంబర్ 17 ప్రజా విక్షణం**

మండల పరిధిలోని గద్దెగూడం గ్రామంలో గురువారం రాత్రి శ్రీ లక్ష్మి గణపతి యూత్ ఆధ్వర్యంలో 3వ వార్డ్ లో ప్రతిష్టపించిన గణేష్ కి ఘనంగా గణపతి దీపారాధన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాలనీ 3వ వార్డ్ మెంబెర్ ఉప్పుగంటి నాగమ్మ, మహిళలు యువకులు యూత్ అధ్యక్షుడు దేవేందర్, శివ,రాజు,సతీష్ చందు,శివాజీ పాల్గొన్నారు.





# ఉన్నతి విద్యా ప్లస్‌తో బోధనా నాణ్యతను పెంచాలి...

## అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠ్యాంశాలను సకాలంలో పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్...

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 17 (ప్రజావీ క్షణం న్యూస్ )**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఉన్నతి విద్యా ప్లస్ కార్యక్రమంలో భాగంగా అకడమిక్ క్యాలెండర్‌ను పకడ్బందీగా అమలు చేస్తూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో తిర్యాణి, ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల సబ్జెక్టు ఉపాధ్యాయులతో బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా, వారి ఆసక్తిని పెంచే విధంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. అకడమిక్ క్యాలెండర్‌కు అనుగుణంగా పాఠ్యాంశాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. తరగతి గదుల్లో కృత్రిమ మేధ ఆధారిత బోధనా సహాయక వ్యవస్థలను వినియోగించడం ద్వారా పాఠ్యాంశాల సారాంశం, విద్యార్థుల సందేహాల నివృత్తి, సంబంధిత దృశ్యాలు, అనుకరణాత్మక బోధనా సాధనాలను అందుబాటులోకి తీసుకురావచ్చని తెలిపారు. దీంతో విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి, అవగాహన, అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఉన్నతి విద్యా ప్లస్ ద్వారా పాఠశాలల్లో బోధనా నాణ్యతను పెంచడంతో పాటు విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు బోధనలో ఎదుర్కొంటున్న సమస్యలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకుని, గుర్తించిన సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనుల వేగవంతానికి పకడ్బందీ ప్రణాళిక!

## పీఆర్ అధికారులతో సమీక్షించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**బర్రింకాలపాడు సెప్టెంబర్ 17:(ప్రజా వీక్షణం)**

పోలవరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పీఆర్ (పంచాయతీరాజ్) శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బర్రింకాలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్న రహదారులు, వంతెనలు, డ్రైనేజీ, గ్రామీణ మౌలిక వసతులు తదితర అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతి, పూర్తికావాల్సిన పనులు, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట్ల పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పీఆర్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బాపట్లలో ఘనంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం!

**బాపట్ల : సెప్టెంబర్ 17 ( ప్రజా వీక్షణం )**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, బాపట్ల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దేవాలయం వద్ద ప్రత్యేక 'ఆశీర్వాద్ కా దియా' (ఆశీర్వాద దీపం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా దేశ సేవలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపూర్ణ ఆయురారోగ్యాలతో, దృఢమైన బలాగాలతో వర్ధిల్లాలని దేవుని ప్రార్థించారు. మన దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలిపే శక్తియుక్తులను మోదీ కి దేవుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. "మోదీ నాయకత్వంలో, అభివృద్ధి, సాధికారత మరియు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్' స్ఫూర్తితో భారతదేశం 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్య వైపు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తోంది. ఆయన భవిష్యత్తులోనూ మన దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించాలని కోరుకుంటున్నాను. దేశ ప్రజలందరి ఆశీస్సులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి" అని అభిలషించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ బీజేపి అధ్యక్షుడు బాల నారాయణ, జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బాపట్ల పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ మరియు తెలుగుదేశం, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# రబీకి ముందస్తు యూరియా నిల్వలు

## రైతులకు కొరత లేకుండా చర్యలు

## ఇంచార్జ్ తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకులు నారాయణరావు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా వీక్షణం)**

రానున్న రబీ సీజన్‌లో రైతులకు ఎటువంటి యూరియా కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఇంచార్జ్ తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకులు నారాయణరావు తెలిపారు. తాడేపల్లిగూడెం రేక్ పాయింట్‌కు గురువారం 350 మెట్రిక్ టన్నుల క్రిబ్కో యూరియా దిగుమతి అయిందని చెప్పారు. ఇందులో 100 మెట్రిక్ టన్నులను ప్రైవేట్ ఎరువుల డీలర్లకు, మిగిలిన 250 మెట్రిక్ టన్నులను ఏపీ మార్క్‌ఫెడ్‌కు కేటాయించామని నారాయణరావు తెలిపారు. మొత్తం 350 మెట్రిక్ టన్నుల యూరియాను కంపెనీ ఖాతాలో ఉంచి, తాడేపల్లిగూడెం పరిధిలోని గోదాములకు తరలించామని చెప్పారు. రానున్న రబీ సీజన్‌కు సంబంధించి రైతుల అవసరాలకు అనుగుణంగా ఈ యూరియాను వినియోగించనున్నామని వివరించారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com